


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 9 సంచిక :313 పేజీలు :8 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : కాకినాడ | బుధవారం 15 జూలై 2026 | వెల : 1/-రూ ॥

VOLUME :9 ISSUE :313 PAGES :8 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : KAKINADA | WED 15 JULY 2026 | PRICE : 1/- RS

Simultaneously Published form Kakinada,Ongole,Visakhapatnam,Bapatla,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



సబ్ రిజిస్టర్

# ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు..?

## ప్రభుత్వ కార్యాలయమా.. ప్రైవేట్ ఆఫీసా..?




## ప్రత్యేక కథనం – ఎపిసోడ్ -1

**తన ప్రైవేట్ సిబ్బందికి ఏసీ రూముల్లో చైర్**




**కింది స్థాయి ప్రభుత్వ ఉద్యోగులు మీట పై కూర్చోవాల్సిందే**



**ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ సిబ్బందితో పనులు**



**వినియోగదారులకు రిజిస్ట్రార్ కోసం తప్పని తిప్పలు**



**'ఏసీఆర్ రిజిస్ట్రేషన్'** దరఖాస్తులపై కారణం లేని తిరస్కరణల ఆరోపణలు

**అదనపు పసూళ్ల ఆరోపణలు..** ప్రతి డాక్యుమెంట్‌పై 1 నుంచి 2 శాతం డిమాండ్ చేస్తున్నారని విమర్శలు

**ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం**

**సబ్ రిజిస్ట్రార్ వ్యవహారశైలిపై విచారణకు ప్రజల డిమాండ్**

## ప్రజాధనం – ప్రైవేట్ పెత్తనం? ఇలాగేనా ప్రభుత్వ సేవ ?

- మిగతా 2లో

# అసలు సమస్యే రాకుండా చూసేవాడు అద్భుతమైన అధికారి

- మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సమావేశం
- సమస్య రాకముందే పసిగట్టాలి.. అదే సమర్థత అన్న చంద్రబాబు
- అధికారులు ఫీల్డ్‌లోకి వెళ్లాలి.. నాలుగు గోడలకే పరిమితం కావొద్దని సూచన
- ఇకపై నెలవారీ ఆర్థిక నివేదికల (వీజు=) ఆధారంగా సమీక్ష ఉంటుందని స్పష్టీకరణ

- మిగతా 2లో



కాపు ఉద్యమ సారధి ఇకలేరు

వయస్సు 73 సంవత్సరాలు



# సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

- కాపు ఉద్యమ నేత ముద్రగడ ఇకలేరు
- కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స
- ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచిన నేత
- కాపు ఉద్యమ నేతగా రాష్ట్ర రాజకీయాల్లో బలమైన ముద్ర

- మిగతా 2లో

# జగన్ హయాంలో 275 మంది మత్స్యకారులు మృతి చెందారు

- వైసీపీ పాలనలో మృతి చెందిన మత్స్యకారుల కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించలేదన్న అచ్చెన్నాయుడు
- గొడ్డలి పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టిందని ఎద్దేవా
- మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని వ్యాఖ్య

- మిగతా 2లో



## ప్రభుత్వ నిర్లక్ష్యమే

# మత్స్యకారుల ప్రాణాలు బలిగొంది



**మత్స్యకార మృతుల కుటుంబాలను పరామర్శించిన జగన్**

- మత్స్యకారులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జగన్ విమర్శ
- ఆ రోజు రాత్రి 10.30 గంటలకు బాధితులు కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టినా స్పందించలేదని ఆగ్రహం
- తీరానికి 10 మైళ్ల దూరంలోనే ప్రమాదం జరిగినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపణ
- ఇప్పటికైనా బాధితులకు రూ. కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్

- మిగతా 2లో









> “ ప్రభుత్వానికి మానవత్వం లేదు. ఉంటే రూ.10 లక్షలు ఇచ్చి, చేతులు దులుపుకునేవారు కాదు. మత్స్యకార బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన నెలలోపే బాధిత కుటుంబాలను ఆదుకుంటాం.
>
> – వైఎస్ జగన్, వైసీపీ అధినేత

## ఎడిటర్ వ్యూ

# రష్యాకు చెక్

రష్యా నుంచి పెరుగుతున్న బాలిస్టిక్ క్షిపణుల ముప్పును ఎదుర్కొనేందుకు ఉక్రెయిన్‌తో పాటు మరో తొమ్మిది యూరప్ దేశాలు కొత్త కూటమిని ఏర్పాటు చేస్తున్నట్లు సోమవారం ప్రకటించాయి. గత నాలుగేళ్లకు పైగా రష్యా పూర్తి స్థాయి దాడిని తట్టుకుని పోరాడిన ఉక్రెయిన్ అనుభవాన్ని వినియోగించుకుని యూరప్‌కు ఉమ్మడి బాలిస్టిక్ క్షిపణి రక్షణ వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించాయి. పారిస్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో జరిగిన సమావేశంలో డెన్మార్క్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, నార్వే, స్పెయిన్, స్వీడన్, బ్రిటన్ నాయకులు ఈ ప్రకటన చేశారు. "యూరప్‌కు ఉమ్మడి బాలిస్టిక్ క్షిపణి రక్షణ సామర్థ్యాన్ని నిర్మించడమే మా లక్ష్యం" అని సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎదురయ్యే క్షిపణి ముప్పును అడ్డుకోవాలంటే సమగ్ర, సమన్వయంతో కూడిన క్షిపణి రక్షణ వ్యవస్థ అవసరమని వారు అభిప్రాయపడ్డారు. రష్యా దాడులను ఎదుర్కొంటూ ఉక్రెయిన్ సంపాదించిన అనుభవం ఈ ప్రణాళికకు ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ రక్షణ వ్యవస్థ ఎప్పటిలోగా సిద్ధమవుతుందన్న దానిపై గడువు ప్రకటించలేదు. ఇతర దేశాలు కూడా ఈ కూటమిలో చేరే అవకాశం ఉందని వెల్లడించారు.

**ఏడాదిలో కొత్త వ్యవస్థ లక్ష్యం...**

తమ భాగస్వామ్య దేశాలతో కలిసి వచ్చే 12 నెలల్లో తక్కువ ఖర్చుతో భారీ స్థాయిలో తయారు చేయగల క్షిపణి వ్యవస్థను అభివృద్ధి చేసే అవకాశం ఉందని జెలెన్‌స్కీ చెప్పారు. దీని వల్ల యూరప్ తన అవసరాలకు తానే క్షిపణి నిరోధక వ్యవస్థలను తయారు చేసుకోవడంతో పాటు అవసరమైన ఇతర దేశాలకు కూడా అందించగలదని వివరించారు. శీతాకాలం ప్రారంభమయ్యేలోపు వైమానిక రక్షణను మరింత బలోపేతం చేయాలని ఉక్రెయిన్ ప్రయత్నిస్తోంది. ప్రతి శీతాకాలంలో రష్యా విద్యుత్, తాగునీరు, తాపన వ్యవస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులు పెంచుతుందని జెలెన్‌స్కీ చెప్పారు. పారిస్ సమావేశంలో ఉక్రెయిన్ ప్రతినిధులు ప్రతిపాదిత యాంటీ-బాలిస్టిక్ కార్యక్రమాన్ని ప్రభుత్వాధినేతలు, జాతీయ భద్రత సలహాదారులు, రక్షణ సంస్థల ప్రతినిధులకు వివరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గతవారం ఉక్రెయిన్‌కు పేట్రియాట్ వైమానిక రక్షణ వ్యవస్థలను దేశంలోనే తయారు చేసుకునే లైసెన్స్ ఇస్తామని ప్రకటించారు. ఇది ఉక్రెయిన్‌కు కీలక ముందడుగుగా భావిస్తున్నప్పటికీ, ఆ ప్రణాళిక అమల్లోకి రావడానికి ఇంకా ఏళ్ల సమయం పట్టొచ్చని నిపుణులు చెబుతున్నారు. యూరప్ ప్రతిపాదిస్తున్న కొత్త వ్యవస్థ ఎంత త్వరగా సిద్ధమవుతుందో ఇంకా స్పష్టత లేదు.

**వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్న పుతిన్...**

ఇటీవల ఉక్రెయిన్ రష్యాలోని చమురు శుద్ధి కేంద్రాలు, ట్యాంకర్లు, ఇంధన టెర్మినళ్లపై దీర్ఘశ్రేణి దాడులు చేసింది. వీటి వల్ల పలు ప్రాంతాల్లో ఇంధన కొరత ఏర్పడింది. దీనిపై స్పందించిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గట్టి ప్రతీకారం తప్పదని హెచ్చరించారు. "రష్యా భూభాగాన్ని ఎక్కడ లక్ష్యంగా చేసుకున్నా అదే స్థాయిలో ప్రతిస్పందిస్తాం. అయితే మా దాడులు మరింత శక్తివంతంగా ఉంటాయి" అని క్రెమ్లిన్ అనుకూల కార్యకర్తల సమావేశంలో చెప్పారు. ఇదే సమయంలో బ్రస్సెల్స్‌లో సమావేశమైన యూరప్ విదేశాంగ మంత్రులు ఉక్రెయిన్ అవసరాలు, యూరప్‌కు రష్యా నుంచి ఎదురవుతున్న ముప్పుపై చర్చించారు.

**చర్చలకు రష్యాను ఒప్పించాలని ...**

ఉక్రెయిన్ తాజా విజయాలను ఆసరాగా తీసుకుని యుద్ధానికి ముగింపు పలికే చర్చల బల్లపై పుతిన్‌ను తీసుకురావాలని ఉక్రెయిన్, దాని యూరప్ భాగస్వాములు భావిస్తున్నారు. అయితే అమెరికా మధ్యవర్తిత్వ ప్రయత్నాలు కొనసాగుతున్నా రాజీకి సిద్ధమన్న సంకేతాలు మాస్కో నుంచి కనిపించడం లేదు. పారిస్ సమావేశాన్ని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ తక్కువ చేసి మాట్లాడారు. "ఇది యుద్ధాన్ని ప్రోత్సహించే దేశాల కూటమి. రష్యాకు వ్యూహాత్మక పరాజయం కలిగించవచ్చన్న భ్రమలో ఉన్నవారి సమూహం" అని వ్యాఖ్యానించారు.

**డ్రోన్ దాడులతో రష్యాపై ఒత్తిడి...**

డ్రోన్ సాంకేతికతలో సాధించిన పురోగతితో ఉక్రెయిన్ ఇటీవల పైచేయి సాధించిందని పశ్చిమ దేశాల అధికారులు, విశ్లేషకులు చెబుతున్నారు. ముందుబాటుకు వెనుకనున్న సరఫరా మార్గాలపై దాడులు చేయడంతో రష్యా సైన్యానికి ఇబ్బందులు పెరిగి, ముందుకు సాగడం నెమ్మదించిందని వారు విశ్లేషిస్తున్నారు. జూలై 6 నుంచి 13 మధ్య అజోవ్ సముద్రంలో క్రిమియా సమీపంలో రష్యాకు చెందిన 105 నౌకలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేశామని ఉక్రెయిన్ మానవరహిత వ్యవస్థల దళాల కమాండర్ రాబర్ట్ బ్రోవ్డీ తెలిపారు. వీటిలో ట్యాంకర్లు, సరకు నౌకలు, ఫెర్రీ, టగ్‌బోట్లు ఉన్నాయని చెప్పారు. ఈ వివరాలను స్వతంత్రంగా నిర్ధారించడం సాధ్యం కాలేదు. రష్యా కూడా వెంటనే స్పందించలేదు.

**మోల్డోవాలో పడిన డ్రోన్...**

ఒడెసా ప్రాంతంపై రష్యా రాత్రిపూట జరిపిన దాడుల సమయంలో ప్రయోగించిన ఒక డ్రోన్ మోల్డోవా భూభాగంలో కూలి పేలిందని ఆ దేశ విదేశాంగ శాఖ తెలిపింది. దీనిని తీవ్రంగా ఖండించింది. మరోవైపు రష్యా వైపు దూసుకొచ్చిన 350 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చివేసినట్లు మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ తెలిపారు. వాటిలో 50 డ్రోన్లు రాజధాని సమీపంలోనే కూల్చివేశామని చెప్పారు. మాస్కో ప్రాంత గవర్నర్ ఆండ్రే వోరోబ్యోవ్ ప్రకారం, రాత్రి జరిగిన దాడిలో 81 డ్రోన్లను అడ్డుకున్నారు. పియోనెర్స్కీ ప్రాంతంలో ముగ్గురు మరణించగా, మరో ముగ్గురు గాయపడ్డారు. అదే సమయంలో రష్యా ఉక్రెయిన్‌పై 134 దీర్ఘశ్రేణి డ్రోన్లు, మూడు మార్గనిర్దేశిత క్షిపణులు ప్రయోగించినట్లు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది. ఒడెసా పోర్టు మౌలిక సదుపాయాలపై జరిగిన దాడిలో టోగో జెండాతో ఎరువులు తీసుకెళ్తున్న ఓ వాణిజ్య నౌకకు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో ఐదుగురు సిబ్బంది మరణించగా, మరో పది మంది గాయపడ్డారని ప్రాంతీయ సైనిక పరిపాలన అధికారి ఒలెహ్ కిపర్ వెల్లడించారు.

# పీఓకేలో పాక్ దళాల కాల్పులు.. ఆరుగురు పౌరులు మృతి

- మొదటి పేజీ తరువాయి

తెగబడ్డాయి. నిరసనకారులను చెదరగొట్టే నెపంతో పాక్ సైనిక, పారామిలిటరీ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పుల్లో ఆరుగురు పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. పాక్ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిరసనగా స్థానికుల్లో దశాబ్దాలుగా పేరుకుపోయిన అసంతృప్తి ఈ తాజా రక్తపాతంతో మరింత తీవ్రరూపం దాల్చింది.

**వైట్ హౌస్ చేరిన పీఓకే నిరసన గళం:**

తాజాగా జరిగిన ఈ దారుణానికి సరిగ్గా ఒక రోజు ముందే అమెరికాలోని వాషింగ్టన్‌లో నివసిస్తున్న పీఓకే కమ్యూనిటీ ప్రతినిధులు వైట్ హౌస్ వెలుపల భారీ ప్రదర్శన చేపట్టారు. మహిళలు, పిల్లలతో సహా సుమారు 100 మందికి పైగా ఈ నిరసనలో పాల్గొని తీవ్ర మానవీయ సంక్షోభాన్ని అంతర్జాతీయ సమాజం దృష్టికి తీసుకెళ్లారు. పీఓకే పౌర నివాస ప్రాంతాల నుండి పాక్ సైన్యాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. దాదాపు 40 లక్షల మంది ప్రజలను బాహ్య ప్రపంచానికి దూరం చేస్తూ పాక్ ప్రభుత్వం విధించిన ఇంటర్నెట్ బంధనాన్ని (బ్లాకౌట్) ఎండగట్టారు. తమ ప్రాణాలను కాపాడటానికి, మానవీయ సహాయం అందించడానికి భారత్ తక్షణమే జోక్యం చేసుకోవాలని నిరసనకారులు అసాధారణ విజ్ఞప్తి చేశారు. మానవతా దృక్పథంతో పూంచ్, దోడా సెక్టార్ల ద్వారా నియంత్రణ రేఖ (ాశీజ) ను తెరవాలని కూడా కోరారు.

**ఇది వ్యవస్థీకృత దోపిడే.. పాకిస్తాన్‌పై భారత్ ఆగ్రహం:**

పాకిస్తాన్ అక్రమంగా, బలవంతంగా ఆక్రమించుకున్న ప్రాంతాల్లో దశాబ్దాలుగా సాగిస్తున్న వ్యవస్థీకృత దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు పీఓకే లో జరుగుతున్న నిరసనలే ప్రత్యక్ష నిదర్శనం అని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల సరఫరాను నిలిపివేయడం, పోలీసుల క్రూరత్వం, ఇంటర్నెట్ బ్లాక్‌అవుట్‌లను అమలు చేయడం వంటి చర్యలపై విదేశాంగ మంత్రిత్వ శాఖ పాకిస్థాన్‌ను భారత్ తీవ్రంగా విమర్శించింది. నిరాయుధ పౌరులపై ప్రాణాంతక బలప్రయోగం చేసిన ఫలితంగా విషాదకరమైన ప్రాణనష్టం జరిగిందని ఆయన అన్నారు. పౌరులపై సాగిస్తున్న అణచివేతకు అంతర్జాతీయ సమాజం పాక్?ను జవాబుదారీగా చేయాలని భారత్ పేర్కొంది.

# ఫిఫా వరల్డ్ కప్ నాకౌట్ మ్యాచ్ లు.. కర్ణాటక ప్రభుత్వ కీలక నిర్ణయం

ఫిఫా ప్రపంచకప్ 2026 పోటీల నేపథ్యంలో ఫుట్‌బాల్ అభిమానులకు కర్ణాటక ప్రభుత్వం తీపి కబురు అందించింది. సెమీఫైనల్, ఫైనల్ మ్యాచ్‌లను పురస్కరించుకుని బెంగళూరు నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లను తెల్లవారుజామున 3:30 గంటల వరకు తెరిచి ఉంచేందుకు ప్రభుత్వం అనుమతించింది. ఈ వెసులుబాటుతో అర్ధరాత్రి దాటిన తర్వాత జరిగే మ్యాచ్‌లను క్రీడాభిమానులు ప్రత్యేక స్క్రీనింగ్‌ల ద్వారా వీక్షించే అవకాశం లభించింది. నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా చేసిన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మంగళవారం వెల్లడించారు. జులై 14, 15, 19 తేదీల్లో ఈ ప్రత్యేక మినహాయింపు అమలులో ఉంటుందని ఆయన పేర్కొన్నారు. వివిధ దేశాల మధ్య ఉన్న సమయ వ్యత్యాసం కారణంగా, ఈ మ్యాచ్‌లు భారత కాలమానం ప్రకారం అర్ధరాత్రి దాటిన తర్వాతే ప్రసారం కానున్నాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి డీకే శివకుమార్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, "ఫుట్‌బాల్ క్రీడ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి స్ఫూర్తినిస్తుంది. అభిమానుల అభ్యర్థన మేరకు బెంగళూరులో ఆహార సేవల సమయాన్ని అర్ధరాత్రి 1 గంట నుంచి 3:30 గంటల వరకు పొడిగిస్తున్నాం. ప్రజా భద్రత, శాంతిభద్రతలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూనే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు.

# సీనియర్ నేత ముద్రగడ పద్మనాభం కన్నుమూత

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సీనియర్ నేత, కాపు ఉద్యమ సారథి ముద్రగడ పద్మనాభం (73) మంగళవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఆయన కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణవార్తతో ఏపీ రాజకీయ వర్గాల్లో, ఆయన అనుచరుల్లో తీవ్ర విషాదం నెలకొంది. తూర్పుగోదావరి జిల్లా కిర్లంపూడిలో 1953, జనవరి 22న జన్మించిన ముద్రగడ పద్మనాభం, కాపు సామాజిక వర్గ రిజర్వేషన్ల కోసం సాగించిన ఉద్యమాలతో రాష్ట్రవ్యాప్తంగా బలమైన నేతగా గుర్తింపు పొందారు. తన రాజకీయ జీవితంలో అనేక పార్టీలలో పనిచేసిన ఆయన, ఇటీవలి కాలంలో వైసీపీలో చేరి, ఆ పార్టీలోనే కొనసాగారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన ముద్రగడ, 1977లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. 1978లో జనతా పార్టీ తరఫున తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ సమయంలో ప్రత్తిపాడు నుంచి గెలిచారు. అనంతరం 1982లో తెలుగుదేశం పార్టీలో చేరి 1983, 1985, 1989 ఎన్నికల్లో వరుసగా గెలుపొందారు. ఎన్టీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత టీడీపీతో విభేదించి ప్రజా రక్షణ సమితి, తెలుగునాడు పేర్లతో సొంత పార్టీలు స్థాపించారు. 1999లో కాకినాడ నుంచి ఎంపీగా కూడా విజయం సాధించారు. రాజకీయ నాయకుడిగా కంటే కాపు ఉద్యమ నేతగా ముద్రగడ పద్మనాభం రాష్ట్రవ్యాప్తంగా సుపరిచితులు. కాపులకు రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్‌తో ఆయన అనేక పోరాటాలు, దీక్షలు చేపట్టారు. ముఖ్యంగా, 2016లో తునిలో ఆయన ఆధ్వర్యంలో జరిగిన 'కాపు ఐక్య గర్జన' సభ, తదనంతర పరిణామాలు అప్పట్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టించాయి. 2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో ఆయన రాజకీయ వైఖరి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది. పిఠాపురం నియోజకవర్గంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను ఓడిస్తానని సవాల్ విసిరారు. ఆ ఎన్నికల్లో పవన్ కల్యాణ్ ఘన విజయం సాధించడంతో, తాను ఇచ్చిన మాటకు కట్టుబడి ముద్రగడ తన పేరును 'ముద్రగడ పద్మనాభరెడ్డి'గా గెజిట్ నోటిఫికేషన్ ద్వారా అధికారికంగా మార్చుకున్నారు. గత ఏడాది కాలంగా వయసు రీత్యా పలు ఆరోగ్య సమస్యలతో ఆయన తరచూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం. ముద్రగడకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆయన మృతిపట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం తెలియజేస్తున్నారు.

# ఆ సబ్ రిజిస్ట్రార్ రూటే సెపరేటు..?

- భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రైవేట్ పెత్తనం..?
- ప్రజలకు తప్పని ఇబ్బందులు, లంచాల ఆరోపణలు
- ప్రభుత్వ కార్యాలయాన్ని ప్రైవేట్ కార్యాలయంగా మార్చారా..?
- భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తీవ్ర ఆరోపణలు
- ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం
- ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ సిబ్బందితో పనులు
- వినియోగదారులకు రిజిస్ట్రేషన్ కోసం తప్పని తిప్పలు
- 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' దరఖాస్తులపై కారణం లేని తిరస్కరణల ఆరోపణలు
- అదనపు వసూళ్ల ఆరోపణలు.. ప్రతి డాక్యుమెంట్‌పై శాతం డిమాండ్ చేశారనే విమర్శలు
- సబ్ రిజిస్ట్రార్ వ్యవహారశైలిపై విచారణకు ప్రజల డిమాండ్

**భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ప్రభుత్వ వ్యవస్థకు బదులుగా ప్రైవేట్ వ్యక్తుల పెత్తనం నడుస్తోందన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ వ్యక్తులతో ప్రభుత్వ పనులు చేయించడం, రిజిస్ట్రేషన్ సేవల కోసం వచ్చిన ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం, అదనపు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాక, 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' దరఖాస్తులను సరైన కారణం లేకుండానే తిరస్కరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారాలపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.**

ఎడిటర్ పెన్ పవర్ ఏలూరు, జూలై 14:

పశ్చిమ గోదావరి జిల్లా భీమడోలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నప్పటికీ, కీలక పనులను ప్రైవేట్ వ్యక్తులతో నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు సాధారణ వాతావరణంలో పనిచేస్తుండగా, ప్రైవేట్ వ్యక్తులు ప్రత్యేక గదుల్లో కూర్చొని ప్రభుత్వానికి సంబంధించిన ఫైళ్లు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలను నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు బాధితులు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ఎనీవేర్ రిజిస్ట్రేషన్' విధానంలో కూడా సరైన కారణం లేకుండానే దరఖాస్తులను తిరస్కరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. దీంతో ప్రజలు అనవసరంగా పలుమార్లు కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు, ప్రతి రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్‌పై అదనంగా శాతం చొప్పున డబ్బులు చెల్లించాలని ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలు నిజమైతే అది ప్రభుత్వ సేవల పారదర్శకతపై తీవ్ర ప్రభావం చూపే అంశమని ప్రజలు పేర్కొంటున్నారు. కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులను పక్కనబెట్టి ప్రైవేట్ వ్యక్తులతో ప్రభుత్వ పనులు చేయించడం చట్టబద్ధమేనా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వ కార్యాలయంలో ప్రైవేట్ వ్యక్తుల పాత్రపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే, ప్రశ్నించిన వారిపై అనుచితంగా స్పందిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అధికారి ప్రజల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ఈ మొత్తం వ్యవహారంపై స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ తక్షణ విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణల్లో నిజానిజాలను నిర్ధారించి, తప్పు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ నిర్లక్ష్యమే మత్స్యకారుల ప్రాణాలు బలిగొంది

మత్స్యకారులను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఈ నెల 4న జరిగిన పడవ ప్రమాదంలో ఆరుగురు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. విశాఖపట్నం సమీపంలోని జబ్బర్ తోటలో బాధిత మత్స్యకార కుటుంబాలను, ప్రమాదం నుంచి బయటపడిన చిన్నాను జగన్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. తీరానికి 10 మైళ్ల దూరంలోనే ఘటన జరిగినా, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఆరుగురు మత్స్యకారులు జలసమాధి అయ్యారని దుయ్యబట్టారు. ఆ రోజు రాత్రి 10.30 గంటలకు బాధితులు కలెక్టర్, మెరైన్ సీఐకి మెసేజ్ పెట్టినా స్పందించలేదన్నారు. 5వ తేదీన చైనా బోటు సిబ్బంది చిన్నాను కాపాడటంతో అతను బ్రతికి బయటపడ్డాడని తెలిపారు. ప్రభుత్వం

తప్పు చేసింది కాబట్టే త్రీమెన్ కమిటీ వేశారని, ఆ నివేదిక కూడా తప్పులతడకగా ఉందన్నారు. ప్రభుత్వానికి మానవత్వం లేదని, ఉంటే రూ.10 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకునేవారు కాదన్నారు. ఇప్పటికైనా బాధితులకు రూ.కోటి చొప్పున ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని, మత్స్యకార బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వైసీపీ మళ్లీ అధికారంలోకి వచ్చిన నెలలోపే బాధిత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

# జగన్ హయాంలో 275 మంది మత్స్యకారులు మృతి చెందారు

మత్స్యకారులను పట్టించుకోవడం లేదని వైసీపీ అధినేత జగన్ చేసిన విమర్శలపై మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మత్స్యకారుల గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని అన్నారు. వైసీపీ పాలనలో ప్రకృతి వైపరీత్యాల వల్ల 275 మంది మృతి చెందారని తెలిపారు. అయితే, వారిని జగనే చంపేశారని అవివేకంగా తాము మాట్లాడబోమన్నారు. నాడు మృతి చెందిన 275 మంది కుటుంబాలను జగన్ ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. గొడ్డలి పార్టీ అబద్ధాల పునాదులపై పుట్టిందని అచ్చెన్నాయుడు ఎద్దేవా చేశారు. సీదిరి అప్పలరాజు కుమారుడు ఓ వ్యక్తిని తన వాహనంతో ఢీకొట్టి చంపినా వైద్యం చేయించకపోవడం దారుణమని విమర్శించారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుందని, ట్రాన్స్‌పాండర్లు ఏర్పాటు చేసి మత్స్యకారుల భద్రతకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. జగన్ చేసే చౌకబారు వ్యాఖ్యలను ప్రజలు నమ్మరని అన్నారు.

# అసలు సమస్యే రాకుండా చూసేవాడు అద్భుతమైన అధికారి

"సమస్య వచ్చిన తర్వాత పరిష్కరించేవాడు మంచి అధికారి అయితే, అసలు సమస్యే తలెత్తకుండా ముందుచూపుతో పనిచేసేవాడు అద్భుతమైన అధికారి. ఆ కోణంలో అధికారులు పనిచేయాలి" అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతాధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయి వాస్తవాలు తెలియాలంటే అధికారులు నాలుగు గోడలు దాటి ప్రజల్లోకి వెళ్లాల్సిందేనని, వినూత్న ఆలోచనలతోనే సుపరిపాలనను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లగలమని హితవు పలికారు. మంగళవారం సచివాలయంలో మంత్రులు, ప్రభుత్వ కార్యదర్శులు, విభాగాధిపతులతో నిర్వహించిన ఉన్నతస్థాయి సమావేశంలో సీఎం మాట్లాడారు.

**డేటా ఆధారిత పాలన.. నెలవారీ నివేదికలతో సమీక్ష**

డేటా డ్రివెన్ గవర్నెన్స్‌తో రియల్ టైమ్ ఫలితాలు సాధించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. దీనికోసం దేశంలోనే మొదటిసారిగా నెలవారీ ఆర్థిక నివేదికల (మంత్లీ ఎకనామిక్ రిపోర్ట్స్ - వీజు=) ద్వారా రాష్ట్ర ప్రగతిని సమీక్షించుకునే విధానానికి శ్రీకారం చుడుతున్నామని ప్రకటించారు. "ఇకపై ప్రతీ నెలా ఆర్థిక నివేదికలు విడుదల చేస్తాం. వాటి ఆధారంగా ప్రభుత్వ శాఖల పనితీరు, రెవెన్యూ రాబడులు, అధికారుల నైపుణ్యాలను అంచనా వేసుకుని ముందుకు వెళ్తాం. ప్రతీ నెలా కార్యదర్శులు, హెచ్‌వోడీలతో సమావేశమై పురోగతిని సమీక్షించుకుందాం," అని తెలిపారు.

గత ఐదేళ్ల (2019-24) పాలనలో రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయని, విధ్వంసం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. "గత రెండేళ్లుగా సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన కోసం సమిష్టిగా పనిచేసి, క్షేత్రస్థాయిలో కొంతవరకు మార్పు తేగలిగాం. గత పాలనలో పారిశ్రామికవేత్తలకు ఏపీపై నమ్మకం పోయింది. మేం వచ్చాక పరిస్థితి మార్చి, దేశంలోనే అత్యధిక పెట్టుబడులు ఆకర్షించాం. ఏపీ ఇప్పుడు పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానం" అని అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా 'స్వర్ణాంధ్ర-2047' విజన్‌ను రూపొందించామని, తలసరి ఆదాయం, జీఎస్డీపీ వృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్నామని వివరించారు.

**అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి**

ప్రజల నుంచి వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని శాఖల పనితీరు సరిగా లేకపోవడంతో, ముఖ్యంగా రెవెన్యూ శాఖలో భూ వివాదాలపై ఫిర్యాదులు వెల్లువెత్తాయని పేర్కొన్నారు. పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టమ్ (ూ+=ా)లో 'జీరో పెండెన్సీ' లక్ష్యంగా పెట్టుకోవాలని అన్ని శాఖలకు సూచించారు. శెట్టిపల్లి, వట్టిచెరుకూరు వంటి ప్రాంతాల్లో భూ సమస్యలను పరిష్కరించామని, రీసర్వే ద్వారా ప్రతి నెలా 9వ తేదీన రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని గుర్తుచేశారు.

**ప్రాజెక్టులు, అభివృద్ధి పనులపై స్పష్టత**

రాష్ట్రంలోని జలవనరుల ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో దృష్టి సారించిందని సీఎం తెలిపారు. 2027 మార్చి నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని పునరుద్ఘాటించారు. ఆగస్టు 14న పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి గోదావరి జలాలను విడుదల చేస్తామని, సెప్టెంబరు 1న వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ప్రారంభిస్తామని ప్రకటించారు. రాష్ట్రంలోని 36 ప్రాజెక్టులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ఎల్‌నినో ప్రభావంపై రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఆయా శాఖల కార్యదర్శులు, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

# పనికిరాని నిబంధనలు రద్దు చేయండి! ఆర్టీజీఎస్ సమీక్షలో చంద్రబాబు దిశానిర్దేశం

ప్రభుత్వ పాలనలో వేగం పెంచేందుకు, అభివృద్ధి పనుల్లో జాప్యాన్ని నివారించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫైళ్ల క్లియరెన్స్ పేరుతో అభివృద్ధి ఆలస్యం కాకూడదని స్పష్టం చేసిన ఆయన, అవసరం లేని, పాతబడిపోయిన 'బిజినెస్ రూల్స్'ను సంస్కరించాలని అధికారులను ఆదేశించారు. ఇందుకోసం తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేసి, నిబంధనలను సరళతరం చేయాలని నిర్దేశించారు. మంగళవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్) కేంద్రంలో వివిధ ప్రభుత్వ శాఖల పనితీరుపై ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రోయాక్టివ్ గవర్నెన్స్ అందించడంపై అధికార యంత్రాంగం దృష్టి సారించాలన్నారు. ఉన్నతాధికారులు సరైన నాయకత్వంతో పనిచేస్తేనే ప్రభుత్వ ఫలాలు చిట్టచివరి వ్యక్తి వరకు చేరతాయని స్పష్టం చేశారు. టెక్నాలజీని అనుసంధానం చేస్తూ పాలనలో పారదర్శకత తీసుకురావాలని సూచించారు. 2017తో పోలిస్తే రాష్ట్ర స్థూల ఉత్పత్తి (+ూణూ) 20 శాతం వృద్ధి సాధించిందని, ఈ అవకాశాలను అందిపుచ్చుకునేలా నిబంధనల్లో వెసులుబాటు కల్పించాలన్నారు.

**దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా మార్చాలి**

దేవాదాయ శాఖపై సమీక్షలో భాగంగా రాష్ట్రంలోని 21 ప్రముఖ దేవాలయాలను గ్రోత్ సెంటర్లుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. ఈ ఆలయాల పరిసరాల్లో ఆర్థిక, పర్యాటక కార్యకలాపాలు పెరిగేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రసాదాల నాణ్యతతో పాటు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మెరుగుపరచాలని ఆదేశించారు. దఅదేవిధంగా, ఆర్టీసీ బస్సులు సరైన సమయానికి నడిచేలా చూడాలని, బస్టాండ్లలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అగ్నిమాపక శాఖ సేవల ప్రమాణాలను పెంచాలని, రాష్ట్రంలో యూరియా కొరత రాకుండా రైతులకు భరోసా ఇవ్వాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

**ఫిర్యాదుల పరిష్కారానికి క్రౌడ్ సోర్సింగ్**

ప్రభుత్వానికి వచ్చే అన్ని ఫిర్యాదుల స్వీకరణకు 'క్రౌడ్ సోర్సింగ్' విధానాన్ని అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ప్రతి అర్జీని మానవీయ కోణంలో పరిశీలించి, వేగంగా పరిష్కరించాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షతో కొందరి భూములను 22ఏ జాబితాలో చేర్చారని, ఇలాంటి వివాదాలను పరిష్కరించడం ద్వారా ఎన్నో అవకాశాలను సృష్టించవచ్చని తెలిపారు.

## బీసీలను అవమానిస్తే సహించం: మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, పెన్ పవర్ జూలై 14:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపై కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రంగా ఖండించారు. “బుడ బుక్కలోడు” అనే పదంతో బీసీ వర్గాలను అవమానించడం దురదృష్టకరమని, బీసీలకు జగ్గిరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కుల విద్వేషాలను రెచ్చగొట్టే రాజకీయాలను ప్రభుత్వం సహించదని హెచ్చరించారు. జిల్లా టీడీపీ అధ్యక్షుడు గుత్తుల సాయి, బీసీ రాష్ట్ర కన్వీనర్ పెంద్ర రమేష్ కూడా జగ్గిరెడ్డి వ్యాఖ్యలను ఖండిస్తూ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి గంధం పళ్ళం రాజు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్ పవర్

కాకినాడ

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా


## మాజీ మంత్రి,కాపు ఉద్యమ నేత, ప్రజా శ్రేయోభిలాషి,

# ముద్రగడ ఇకలేరు.









**-యావత్ కాపు జాతి పెద్ద దిక్కును కోల్పోయింది.**

**-ముద్రగడ మృతితో మూగబోయిన కిర్లంపూడి.**

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై, 14:**మాజీ మంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం గత కొన్ని రోజులుగా హైదరాబాద్ సింధు ఆసుపత్రిలో చికిత్స పొందుచూ మంగళవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు. 1978లో రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ముద్రగడ పద్మనాభం ఎమ్మెల్యేగా మంత్రిగా, పార్లమెంటు సభ్యునిగా పనిచేసి తనదైన శైలిలో ప్రజలకు సేవలందించి ప్రజా హృదయాలలో నిలిచారు. ముద్రగడ పద్మనాభం 1953 జనవరి 22 న ఆంధ్రప్రదేశ్‌లోని కిర్లంపూడి గ్రామంలో జన్మించారు. ఆయన తండ్రి వీర రాఘవరావు ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. చిన్ననాటి నుంచే ప్రజాసేవ, రాజకీయాల పట్ల ఆసక్తి పెంచుకున్నారు.

రాజకీయ ప్రస్థానం

1978లో జనతా పార్టీ తరఫున ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాజకీయ జీవితాన్ని ప్రారంభించారు. అనంతరం 1982 సినీ నటుడు నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో (టీడీపీ)లో చేరి 1983, 1985 ఎన్నికల్లో విజయం సాధించారు. తరువాత పలు రాజకీయ పార్టీలలో కొనసాగుతూ నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి లోక్‌సభ సభ్యుడిగా సేవలందించారు.

మంత్రిగా సేవలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసి పలు శాఖలను నిర్వహించారు. ప్రజా సమస్యలపై నేరుగా స్పందించే నాయకుడిగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు లభించింది.

పార్లమెంట్ సభ్యునిగా

1999లో కాకినాడ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఎంపీగా ఎన్నికై పార్లమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రజల సమస్యలను ప్రస్తావించారు.

కాపు ఉద్యమ నాయకుడిగా

ముద్రగడ పద్మనాభం పేరు దేశ వ్యాప్తంగా మారుమ్రోగింది. వ కాపు రిజర్వేషన్ ఉద్యమం. కాపు సామాజిక వర్గాన్ని వెనుకబడిన తరగతుల (బిసి) జాబితాలో చేర్చి రిజర్వేషన్లు కల్పించాలని అనేక సంవత్సరాలు ఉద్యమించారు. ఇందుకోసం నిరాహార దీక్షలు, సభలు, ఆందోళనలు నిర్వహించారు.

2016లో కాపు రిజర్వేషన్ ఉద్యమం సందర్భంగా ఆయన చేపట్టిన నిరాహార దీక్ష రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది.

దాదాపు రెండు దశాబ్దాల పాటు కాపు రిజర్వేషన్ అంశంపై పోరాటం చేసిన ఆయన 2020లో ఉద్యమం నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. ఉద్యమం వల్ల ఆర్థికంగా,ఆరోగ్యపరంగా నష్టపోయానని తెలిపారు.

2024లో ముద్రగడ పద్మనాభం తన కుమారుడు గిరిబాబుతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ప్రజలకు మరింత సేవ చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 2024 ఎన్నికల సమయంలో చేసిన ఒక రాజకీయ ప్రతిజ్ఞ నేపథ్యంలో, ఎన్నికల అనంతరం తన పేరును “ముద్రగడ పద్మనాభం” నుండి “ముద్రగడ పద్మనాభ రెడ్డి”గా మార్చుకున్నారు. ఈ విషయం రాష్ట్ర రాజకీయాల్లో విస్తృత చర్చకు దారితీసింది.

నేరుగా మాట్లాడే నాయకుడు

కాపు సామాజిక వర్గ హక్కుల కోసం దీర్ఘకాల పోరాటం చేసిన ఉద్యమకారుడు

పదవుల కంటే సామాజిక అంశాలపై ఎక్కువగా దృష్టి పెట్టిన నాయకుడిగా గుర్తింపు పొందారు.

తూర్పు గోదావరి ప్రాంత రాజకీయాల్లో ప్రభావవంతమైన వ్యక్తిగా

ముద్రగడ పద్మనాభం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. ఎమ్మెల్యే, మంత్రి, ఎంపీగా సేవలందించడంతో పాటు కాపు రిజర్వేషన్ ఉద్యమానికి ప్రధాన ముఖచిత్రంగా నిలిచారు. ఆయన రాజకీయ జీవితం విజయాలు, ఉద్యమాలు, వివాదాలు, ప్రజా సేవలతో కూడిన సుదీర్ఘ ప్రయాణంగా గుర్తించబడుతుంది.

అమరణ దీక్షలో పాల్గున్న ముద్రగడ కుటుంబం సతి సమేతంగా మరియు వారు కుటుంబ సభ్యులు








## ముద్రగడ పద్మనాభం మృతిపై పలువురి సంతాపం



**కాజులూరు, పెన్ పవర్, జూలై 14:** మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యుడు, కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం మృతిపై కాజులూరు మండలంలో పలువురు రాజకీయ నాయకులు, కాపు సంఘాల ప్రతినిధులు, అభిమానులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా కాపు ఉద్యమానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చిన నాయకుడిగా ముద్రగడ పద్మనాభం సేవలను వారు స్మరించుకున్నారు. అనేక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన వ్యక్తిగా ఆయనను కొనియాడారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ముద్రగడ పద్మనాభం మంగళవారం తుదిశ్వాస విడవడం రాష్ట్రానికే కాకుండా కాపు సమాజానికి తీరని లోటని నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

## ఏలేశ్వరం పట్టణంలో ఇష్టారాజ్యంగా గోవధలు.

బహిరంగ కబేలాలపై అధికారుల చర్యలకు మోకాలడ్డుతున్న నాయకులు.

కప్పల చెరువు చెంతనే గోవధలు.

పల్లెలు, పట్టణాలకు గో మాంసాల సరఫరా.

వివరాలు 4లో..

01

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

క్లాసీఫైడ్ యాడ్స్

కేవలం

యాడ్ 100/-కే

' ఐదు రోజులకు '

'4 సెం.మీ 4 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '

93948 55244

షరతులు వర్తిస్తాయి

## ఉప ముఖ్యమంత్రి ఆదేశాలతో జూలై 19 నుంచి ఏలేరు కాలువకు సాగునీరు

- **53 వేల ఎకరాల ఆయకట్టుకు ఊరట**
- **పురుషోత్తపట్నం నుంచి నీటి మళ్లింపునకు చర్యలు**




**కాకినాడ, పెన్ పవర్,జూలై 14:** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 19వ తేదీ నుంచి ఏలేరు కాలువ కింద ఉన్న 53 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు విడుదల చేసేందుకు జల వనరుల శాఖ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. దీంతో పిఠాపురం,జగ్గంపేట, ప్రత్తిపాడు,పెద్దాపురం,కాకినాడ రూరల్ నియోజకవర్గాల రైతులకు ఊరట లభించనుంది. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఏలేరు జలాశయంలో కేవలం 8.68 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉండటంతో సాగునీటి విడుదల ఆలస్యమైంది. ఈ నేపథ్యంలో రైతుల ఆందోళనను దృష్టిలో ఉంచుకుని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కాకినాడ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి, పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను ఏలేరు జలాశయానికి మళ్లించి నీటి నిల్వలు పెంచాలని ఆదేశించారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ జల వనరుల శాఖ అధికారులతో సమన్వయం చేయగా, జూలై 19 నుంచి ఏలేరు కాలువకు సాగునీరు విడుదల చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఖరీఫ్ సాగుకు అవసరమైన నీటి నిర్వహణ చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు.

## ఏడువారాల వెంకన్న సన్నిధికి పోటెత్తుతున్న భక్తజనం

- స్వామివారి నిత్య అన్నదానానికి భక్తులు విరాళం






**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 14:**ఏడువారాల శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శనానికి రోజురోజుకూ భక్తుల రద్దీ పెరుగుతోంది. తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వేలాదిమంది భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఏడువారాల వ్రతాన్ని పూర్తి చేసుకున్న భక్తులు ఆలయ సన్నిధిలో నిర్వహించే అష్టోత్తర శతనామార్చన, నిత్య కల్యాణోత్సవం వంటి సేవల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు.

భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ఆలయంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమానికి విశేష ఆదరణ లభిస్తోంది. భక్తులు తమ మొక్కులు తీర్చుకున్న అనంతరం అన్నదాన పథకానికి స్వచ్ఛందంగా విరాళాలు సమర్పిస్తూ సేవాభావాన్ని చాటుతున్నారు. అమలాపురానికి చెందిన సిరిగినీడి వెంకన్న నాయుడు, ఈశ్వరమ్మ దంపతులు తమ కుటుంబ సభ్యులతో కలిసి రూ.1,01,116 లను నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమానికి విరాళంగా అందజేశారు.

విరాళం సమర్పించిన దంపతులను ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణతో ఆశీర్వదించగా, ఆలయ ఉప కమిషనర్ నల్ల సూర్యచక్రధరరావు స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఘనంగా సత్కరించారు.భక్తుల విశ్వాసం, సేవా దృక్పథం, ఆలయంలో పారదర్శకంగా కొనసాగుతున్న ధార్మిక కార్యక్రమాలే నిత్య అన్నదాన పథకానికి విస్తృత ఆదరణ లభించడానికి ప్రధాన కారణమని ఆలయ వర్గాలు పేర్కొంటున్నాయి.

## అభివృద్ధిని చూసి ఓర్వలేకే చిర్ల విమర్శలు: టీడీపీ





**రావులపాలెం పెన్ పవర్ జూలై 14:**కొత్తపేట నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకే మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని టీడీపీ నాయకులు మండిపడ్డారు. ప్రజల దృష్టిని అసలు సమస్యల నుంచి మళ్లించేందుకు వ్యక్తిగత విమర్శలు, అవాస్తవ ప్రచారాలను ఆశ్రయించడం ఆయన రాజకీయ దివాలాకోరుతనానికి నిదర్శనమని విమర్శించారు.

కొత్తపేట నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు, ఉపాధి అవకాశాల కల్పన కోసం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి వస్తున్న ఆదరణను జీర్ణించుకోలేకే చిర్ల జగ్గిరెడ్డి విమర్శలకు దిగుతున్నారని ఆరోపించారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం వచ్చినప్పటికీ నియోజకవర్గానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో చిర్ల జగ్గిరెడ్డి విఫలమయ్యారని అన్నారు. ఇప్పుడు అభివృద్ధిపై మాట్లాడకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధమని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన రాజకీయ సంస్కారాన్ని ప్రతిబింబిస్తోందని టీడీపీ నాయకులు విమర్శించారు. ప్రజలు ఇప్పటికే ఆయన వైఖరిని గుర్తించి గత ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పారని, అయినా తీరు మార్చుకోకుండా అదే విధమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని అన్నారు.

ఇకనైనా నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలను పక్కనపెట్టి ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని చిర్ల జగ్గిరెడ్డికి సూచించారు

# ఏలేశ్వరం పట్టణంలో ఇష్టారాజ్యంగా గోవధలు.







- బహిరంగ కబేలాలపై అధికారుల చర్యలకు మోకాలడ్డుతున్న నాయకులు.
- కప్పల చెరువు చెంతనే గోవధలు. పల్లెలు, పట్టణాలకు గో మాంసాల సరఫరా.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 14 :** ఏలేశ్వరం పట్టణంలో ఇష్టారాజ్యంగా గోవధలు జరుగుతుండడం పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో సుందరమైన పార్క్ నిర్మాణానికి కప్పల చెరువును గుర్తించడం, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ పార్కు నిర్మాణానికి ఇటీవల శంకుస్థాపన చేయడం జరిగింది. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో పార్కు చుట్టూ గోవధలు




జరుగుతున్నాయి. పార్కు చుట్టూ గో రక్తం పారుతుంది. ఇది చాలదన్నట్లు ఎస్సీ వార్డులో గో మాంస విక్రయాలు జరుగుతున్నాయి అనే ఆరోపణ ఉంది. కప్పల చెరువుపార్కు చుట్టూ జరుగుతున్న బహిరంగ గోవధలను నిషేధించాలని గత వారం రోజులుగా ప్రజలు విన్నవించుకుంటున్నారు. వచ్చిన ఫిర్యాదుల మేరకు అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి గోవులను వధిస్తున్న వారిని పట్టుకునే ప్రయత్నాలు చేశారు. అధికారులు వస్తున్నారని ముందుగానే తెలుసుకొన్న గోవధల నిర్వాహకుడు పారిపోవడం సర్వసాధారణమైంది. అయితే ఒక వ్యక్తి 112 నంబర్ కు ఫిర్యాదు చేయగా స్థానిక పోలీస్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలనకు మంగళవారం వెళ్ళడంతో గోవధల నిర్వహకుడు పలాయనం చిత్తగించాడు. దీంతో అక్కడే గోవధ చేసిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించారు. ఇది ఇలా ఉండగా సంవత్సరాల తరబడి నందివీధి ప్రక్కనే గల మందుల కాలనీ చెంతనే కప్పల చెరువు ఉంది. చెరువుకు ఆవల ఒడ్డున క్రిస్టియన్ ల స్మశాన వాటిక ఉంది. ఇప్పటివరకు స్మశాన వాటికలో క్రిస్టియన్ల



సమాధుల మధ్యలో బహిరంగంగా రాత్రి వేళల్లో గోవులను వధిస్తున్నారు. గో మాంసాల విక్రయాలకు ఇప్పుడు డిమాండ్ పెరగడంతో కప్పల చెరువు యివతల ఒడ్డున జనావాసాల మధ్య వీధిలో గోవులను వధిస్తున్నారు. దీంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం మౌవుతుంది. అసలు విషయానికి వస్తే విశ్వహిందూ పరిషత్ గో సంరక్షణ సభ్యులు, కబేళాలకు తరలిస్తున్న గోవుల రవాణాను అడ్డుకోవడం, వాటిని రాజవొమ్మంగి మండలంలో గల మాలయపాకల సమీపంలో నిర్వహిస్తున్న గో సంరక్షణ కేంద్రానికి అప్పగిస్తున్నారు. ఈ గోవులను నిరుపేద గిరిజనులు పెంచుకునేందుకు అప్పగిస్తున్నారు. ఇది ఇలా ఉండగా గోవులను పెంచుతానని గిరిజనులు నమ్మబలికి తక్కువ రేటుకు కొని ఏలేశ్వరం పట్టణానికి చెందిన గో మాంసాల విక్రయ దారుడు ఏలేశ్వరానికి తరలిస్తున్నారు. అయితే గోవులను పట్టణంలో విచ్చలవిడిగా వదిలేస్తున్నాడు. తనకు అవసరం వచ్చినప్పుడు గోవులను కప్పలచెరువు వద్దకు తీసుకువెళ్ళి వీధిలోనే బహిరంగంగా వధిస్తున్నాడు. అక్రమార్జనకు అలవాటు పడ్డ వ్యక్తి తను తప్ప వేరొకరు ఎవరూ గోమాంస వ్యాపారం చేయరాదని, అట్లా చేస్తే ఊరుకునేది లేదని దాడులకు పాల్పడుతున్నాడు. గోమాంసానికి డిమాండ్ పెరగడంతో కాకినాడ, రాజమండ్రి వంటి పట్టణాలకే కాకుండా పల్లెలకు సైతం ఇతడే వ్యాపారాన్ని విస్తరించాడు. ఒకవేళ ఎవరైనా ఫిర్యాదు చేసిన, క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళిన అధికారుల చర్యలను వెంటనే ఒక్క ఫోన్ కాల్తో నాయకులు మోకాళ్ళడ్డు తున్నారు. ఈ సమస్య జఠిలం కాకముందే సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు బహిరంగ గోవధలను నివారించి, అక్రమంగా బహిరంగ గోవధలను నిర్వహిస్తున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు, విశ్వహిందూ పరిషత్ గో రక్షణ సమితి సభ్యులు కోరుతున్నారు. అలాగే కప్పలచెరువును సుందరమైన పార్క్ గా తీర్చిదిద్దాలనే ఎమ్మెల్యే సత్య ప్రభ సంకల్పాన్ని నెరవేర్చేందుకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## కొమరగిరిపట్నం లో అమ్మవారిని దర్శించుకున్న మెట్ల రమణబాబు



**అల్లవరం, పెన్ పవర్, జూలై 14**:అల్లవరం కొమరగిరిపట్నం కనక మహాలక్ష్మి అమ్మవారు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శనం చేసుకున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మెట్ల రామ్మూర్తి సహకార సంఘం సొసైటీ చైర్మన్ మెట్ల రమణబాబు అమ్మవారి ఆలయంలో భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు మహాలక్ష్మి అమ్మవారు మూడు రోజులు జరుగు తీర్థంలో పలు రాష్ట్రాల నుంచి గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొంటారు మెట్ల రమణబాబు కి ఆలయ కమిటీ సభ్యులు గజమాలతో సత్కరించారు ఈ సందర్భంగా రమణ బాబు మాట్లాడుతూ ఆలయం నిర్మాణం పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు మూడు రోజులు జరిగే తీర్థంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పెద్దలతో చర్చించారు ఈయన వెంట సుబ్బాలమ్మ దేవస్థానం చైర్మన్ పెద్దిరెడ్డి నాయుడు అమలాపురం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బోనం సత్తిబాబు వెండి బంగారం యూనియన్ మాజీ అధ్యక్షులు చింతలపూడి సత్తిబాబు మెట్ల రామ్మూర్తి సొసైటీ సీఈవో కొమ్మూరి సత్తిబాబు అల్లవరం మండల మాజీ వైస్ ఎంపీపీ గుర్రం నరసింహమూర్తి సీనియర్ జర్నలిస్ట్ గుర్రం బాబ్జి సొసైటీ మాజీ అధ్యక్షులు గునిశెట్టి రోహిణి కుమార్ గ్రామ ఉప సర్పంచ్ గుర్రం శ్రీను గుర్రం దొరబాబు ఆకుల రాము సంగీతం తాతాజీ మెట్ల బాబి కుంపట్ల ఏడుకొండలు నీలయ్య ఆకుల రాము బాబి అధిక సంఖ్యలో కమిటీ సభ్యులు పెద్దలు పాల్గొన్నారు

## పిచ్చికుక్క దాడిలో రాబిస్ సోకి బాలుడు మృతి.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 14:** లింగంపర్తి గ్రామంలో పిచ్చికుక్క దాడిలో రాబిస్ సోకి ఏడేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన మంగళవారం చోటుచేసు కుంది. బాలుడు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళ్తే మండల పరిధి లింగంపర్తి గ్రామం సత్రం పంపు వీధిలో గత నెల 14వ తేదీన పిచ్చికుక్క మనుషులపై పశువుల పై దాడి చేసి సుమారు 28 మందిని కరిచింది. ఈ ఘటనలో బిసెట్టి లక్ష్మణ్ దుర్గ దంపతుల ప్రథమ కుమారుడు సాయి గణేష్ మాధవ పై దాడి చేసి గాయపరిచింది. ఏలేశ్వరం ప్రభుత్వాసుపత్రిలో రాబిస్ వ్యాక్సిన్స్ వేయించారు. గత మూడు రోజుల క్రితం ఆ బాలుడు మాట తడబడడంతో మెరుగైన వైద్యం కోసం కాకినాడ జి జి హెచ్ కు తరలించారు. వ్యాధి తీవ్రత మంగళవారం ఏడు సంవత్సరాల బాలుడు సాయి గణేష్ మాధవ మృతి చెందాడు. ఈ ఘటనతో లింగంపర్తి గ్రామంలో కుటుంబ సభ్యుల రోధనలతో విషాదఛాయలు కమ్ముకున్నాయి. అలాగే పిచ్చికుక్క కరచిన ఒక లేగ దూడ మరణించింది. అయితే పిచ్చికుక్క కరిచిన మిగిలిన 27 మందికి అబ్జర్వేషన్ పెట్టి మెరుగైన వైద్యం అందించాలంటూ ప్రజలు కోరుకుంటున్నారు. ఇప్పటికే ఇబ్బడి ముబ్బడిగా ఏలేశ్వరం పట్టణం, రూరల్ గ్రామాలలో ఊర కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. విచ్చలవిడిగా తిరుగుతున్న కుక్కలను పట్టుకొని సంరక్షణ కేంద్రాలకు తరలించాలని, ప్రజల ప్రాణాలను కాపాడాలంటూ పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## జగ్గంపేట డొక్కా సీతమ్మ క్యాంటీన్ లో అన్నదానం



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 14:** జగ్గంపేట పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 500 మంది నిరుపేదలు, దినసరి కూలీలు, ప్రయాణికులు మరియు అవసరమైన వారికి ఉచిత భోజనం అందించారు. ఈ సేవా కార్యక్రమానికి అయ్యే పూర్తి వ్యయాన్ని తుమ్మలపల్లి రమేష్ తన సొంత నిధులతో భరిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని గత రెండేళ్లుగా ప్రతి మంగళవారం ఎలాంటి విరామం లేకుండా డొక్కా సీతమ్మ క్యాంటీన్ ద్వారా ఈ ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ఇటువంటి సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ తుమ్మలపల్లి రమేష్ కొనసాగిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలోమాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరావు, బొడ్డుకొండ వెంకటరమణ, గంధం శ్రీను, అంకం ఓంకృష్ణ, ముత్యాల శ్రీను, గండికోట శ్రీను, అడబాల వీరబాబు, డ్రిల్ మాస్టారు, వీరమహిళలు మహేంద్రవాడ ఈశ్వరి, కొయ్యల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కాజులూరు మండలంలో ఎస్ఐఆర్ ప్రక్రియ నూరు శాతం పూర్తి

- ఆన్‌లైన్ నమోదు విజయవంతం
- తాహసిల్దార్ జి.ఆర్ .ఠాగూర్

**కాజులూరు, పెన్ పవర్, జూలై 14:**కాజులూరు మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నూరు శాతం ఆన్‌లైన్‌లో పూర్తి చేసినట్లు తాహసిల్దార్ జి. రవీంద్రనాథ్ ఠాగూర్ తెలిపారు.మంగళవారం తాహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని 26 గ్రామాలకు సంబంధించిన ఎస్ఐఆర్ నమోదు ప్రక్రియను పూర్తిస్థాయిలో ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఓటర్ల వివరాలకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు, ఆధార్ కార్డుల ప్రతులు, ఇతర అవసరమైన ధ్రువపత్రాలను కేటగిరీల వారీగా వేరు చేసి తహసిల్దార్ కార్యాలయానికి సమర్పించాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.

అలాగే మరణించిన ఓటర్ల వివరాలు, గ్రామాంతరం వెళ్లిన వారి వివరాలు, ప్రస్తుతం గ్రామాల్లో నివసిస్తూ ఓటు హక్కుకు అర్హులైన వారి వివరాలను విడివిడిగా గుర్తించి సంబంధిత రికార్డులతో కార్యాలయానికి అందజేయాలని సూచించారు.

ఓటరు జాబితా పూర్తిస్థాయిలో పారదర్శకంగా,ఖచ్చితత్వంతో రూపొందించేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తాహసిల్దార్ జి.రవీంద్రనాథ్ ఠాగూర్ ఆదేశించారు.



# తాటి చెట్లను నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

**కామనగరువులో బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తాటి మొక్కల నాటడం -- ప్రకృతి పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని రొంగల గోపీ శ్రీనివాస్ పిలుపు**




**పెన్ పవర్ ఆత్రేయపురం జూలై 14:**డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కామనగరువు గ్రామ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో తాటి మొక్కల నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గౌడ కుల సంఘం నాయకుల సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రొంగల గోపీ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని తాటి మొక్కలను నాటారు.

ఈ సందర్భంగా రొంగల గోపీ శ్రీనివాస్ మాట్లాడుతూ తాటి చెట్టు భారతీయ సంస్కృతి, సంప్రదాయ జీవన విధానంలో ఒక అవిభాజ్య భాగమని అన్నారు. ఇది కేవలం ఒక వృక్షం మాత్రమే కాదని, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ప్రకృతి వరమని పేర్కొన్నారు. పర్యావరణ సమతుల్యతను కాపాడడంలో, భూగర్భ జలాల సంరక్షణలో, జీవ వైవిధ్యాన్ని పరిరక్షించడంలో తాటి చెట్టు కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.తాటి చెట్టు వేలాది కుటుంబాలకు జీవనాధారంగా నిలుస్తోందని, గౌడ సమాజంతో పాటు అనేక గ్రామీణ వృత్తుల మనుగడకు ఈ వృక్షం బలమైన ఆధారమని ఆయన తెలిపారు. తాటి చెట్టును కాపాడటం అంటే ప్రకృతిని, గ్రామీణ సంస్కృతిని, సంప్రదాయాలను, జీవనోపాధులను కాపాడినట్లేనని పేర్కొన్నారు.

ప్రస్తుత కాలంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత కీలక అంశంగా మారిందని, వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అడవుల నరికివేత వంటి పరిస్థితుల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటడాన్ని సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు పచ్చని ప్రకృతిని అందించాలంటే ఇప్పటి నుంచే విస్తృత స్థాయిలో తాటి చెట్లతో పాటు స్థానిక వృక్షాలను నాటాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పసుపులేటి మహాలక్ష్మీరావు, రాష్ట్ర కార్యదర్శి అయినవిల్లి సత్తిబాబు గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కంటుబుక్త శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాలేపు సత్యసాయిరామ్, జోనల్ ఇన్‌చార్జి అయినం బాలకృష్ణ గౌడ్, గౌడ కుల సంఘం నాయకులు రాజులపూడి వెంకటేశ్వరరావు, గామన గంగాధర్, వాకా శ్రీను, పోతుల కిరణ్, కాసాని సుబ్బారావు, ఇళ్ల సత్యనారాయణ, గూడవిల్లి రాంబాబు, బుర్ర ఆంజనేయులు, కట్టా ప్రసాద్, మిద్దె పురుషోత్తం, అంజిబాబు, దొడ్డిపట్ల శ్రీను, పావులూరి వెంకట్ తదితరులు పాల్గొన్నారు

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# నీరు లేక బీడువారిన 90 ఎకరాలు..







**రైతుల ఆందోళనతో రాజీనామా చేసిన నీటి సంఘం డైరెక్టర్**

**కొత్తపేట, పెన్ పవర్, జూలై 14:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం బిళ్లకుర్రు గ్రామపంచాయతీ పరిధిలోని వాడపాలెం లాకు పైన, వానపల్లి ప్రధాన పంటకాలువ నుంచి ఎడమ వైపు బిళ్లకుర్రు వైపు ప్రవహించే ప్రధాన సాగునీటి కాలువకు నీరు అందక సుమారు 90 ఎకరాల ఆయకట్టు తీవ్ర నీటి ఎద్దడిని ఎదుర్కొంటోంది. సాగు సీజన్ ప్రారంభమైనా కాలువలో చుక్క నీరు లేక రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.

యెళిశెట్టివారిపాలెం, నక్కవారిపేట, దేగలవారిపాలెం, వాకాడవారిపాలెం తదితర గ్రామాలకు చెందిన రైతులు, కౌలు రైతులు గత వారం రోజులుగా సాగునీటి కోసం ఆందోళన చేపడుతున్నారు. నారుమళ్లు వేసే సమయంలో కూడా నీరు అందకపోవడంతో కొందరు రైతులు వేసిన నారుమళ్లు ఎండిపోతుండగా, మరికొందరు ఇంకా సాగు ప్రారంభించలేక పొలాలను బీడుగా వదిలేశారు. మంగళవారం నిరసన తలపెట్టి ఎండిపోయిన పంటకాలువలోనే రైతులు కూర్చొని "మా కాలువకు నీరు ఇవ్వండి" అంటూ నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, నీటి సంఘం ప్రతినిధులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొందరు రైతులు చేతుల్లో పురుగుల మందు డబ్బాలు పట్టుకుని, వెంటనే నీరు అందించకపోతే ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ఆత్మహత్యాయత్నానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించడం పరిస్థితి తీవ్రతను తెలియజేసింది.

కౌలు రైతులు మాట్లాడుతూ, ఎకరాలకు వేలాది రూపాయలు కౌలు చెల్లించి, అప్పులు చేసి వ్యవసాయానికి సిద్ధమయ్యామని, మహిళలు పుస్తెలతాడులు సైతం తాకట్టు పెట్టి పెట్టుబడులు సమకూర్చారని, ఇప్పుడు నీరు లేక పంటలు వేయలేని దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**రైతుల నిరసన సెగ.. నీటి సంఘం డైరెక్టర్ రాజీనామా**

రైతుల ఆందోళన తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో నీటి సంఘం డైరెక్టర్ ఎళిశెట్టి వీర్రాజు తన పదవికి రాజీనామా ప్రకటించారు. "రైతులకు నీరు ఇప్పించలేని పదవిలో కొనసాగడం వల్ల ప్రయోజనం లేదు. అధికారులు, ప్రజాప్రతినిధులను ఎన్నిసార్లు కోరినా స్పందన లేదు. రైతులకు న్యాయం చేయలేని ఈ పదవి నాకు అవసరం లేదు" అంటూ ఆయన రాజీనామాను ప్రకటించారు. ఆయన నిర్ణయం రైతుల్లో మరింత చర్చనీయాంశమైంది.

**నిరసన ప్రాంతానికి చేరుకున్న అధికారులు.. త్వరలో నీరు అందిస్తామని హామీ**

రైతుల ఆందోళన విషయం తెలుసుకున్న కొత్తపేట ఎమ్మార్వో రాంబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, ఇరిగేషన్ ఏఈ మాధవ్ నిరసన ప్రాంతానికి చేరుకుని రైతులతో మాట్లాడారు. వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మార్వో రాంబాబు, పై అధికారులతో వెంటనే చర్చించి వాడపాలెం పైకాలువకు సాగునీరు విడుదల చేసే చర్యలు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. రైతులకు త్వరలోనే నీరు అందించేలా ప్రయత్నాలు చేస్తామని, సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు.

అధికారుల హామీపై రైతులు స్పందిస్తూ, మాటలు కాకుండా వెంటనే కాలువలో నీరు ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నీరు విడుదలయ్యే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. సుమారు 90 ఎకరాల ఆయకట్టును కాపాడేందుకు ప్రభుత్వం అత్యవసరంగా జోక్యం చేసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.



# అన్నవరం, తలుపులమ్మ లోవలో ప్లాస్టిక్ నిషేధానికి చర్యలు

**కాకినాడ, పెన్ పవర్,జూలై 14:** జిల్లాలోని ప్రముఖ దేవస్థానాలైన అన్నవరం, తలుపులమ్మ లోవ పరిసరాల్లో సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించి పర్యావరణ పరిరక్షణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అటవీ,దేవాదాయ శాఖల అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,భక్తులు, వ్యాపారుల్లో అవగాహన కల్పించి ప్లాస్టిక్‌కు బదులుగా పర్యావరణహిత వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. అలాగే అన్నవరం ఎకో పార్కును మరింత ఆకర్షణీయంగా అభివృద్ధి చేసి, పరిశుభ్రత, హరితాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, అటవీ--దేవాదాయ శాఖలు సమన్వయంతో పనిచేసి సందర్శకులకు




మెరుగైన సౌకర్యాలు కల్పించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అటవీ



శాఖాధికారి ఎన్. రామచంద్రరావు, అన్నవరం, తలుపులమ్మ లోవ ఈవోలు, అటవీ, దేవాదాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నూకాంబిక ఆలయ అభివృద్ధికి రూ. లక్ష విరాళం.

**ఆలమూరు, పెన్ పవర్, జూలై 14;**మండలంలోని చింతలూరు నూకాంబిక అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో కార్యనిర్వహణాధికారి వుండవల్లీ వీర్రాజు చౌదరి, ఆలయ చైర్మన్ వీరి అప్పారావు, గ్రామ పెద్దలు, గ్రామస్తుల సమక్షంలో ఆలయ అభివృద్ధికి పెదపళ్లకు చెందిన స్వర్గీయ శీని సర్వేశ్వరరావు, వరలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమార్తె, అల్లుడు దాతలు లక్ష్మీపురంకు చెందిన ధోనెల్లీ చౌదరి, ఉమామహేశ్వరి దంపతులు మంగళవారం రూ. 1,00,100 విరాళంగా చెక్కును అందజేశారు. స్థానిక శాసనసభ్యులు బండారు సత్యానందరావు, కూటమి సభ్యుల సూచనల మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వివిధ అభివృద్ధి పనులలో భాగంగా ఈరోజు ఆలయ ప్రాంగణంలో 50వ చండీ హోమం వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారిని దర్శనం చేసుకుని, మొక్కుబడులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఈవో వీర్రాజు చౌదరి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ముఖమండపం, ఆలయ ప్రాకారాలు, గాలిగోపురాల నిర్మాణానికి ప్రణాళికలు రచించి, ఆచరిస్తూ ఆలయ రూపరేఖలలో మార్పులు చేస్తూ నిర్మాణాలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆలయం, ప్రాకారాల మధ్య ఖాళీ ప్రదేశంలో నాపరాయితో ఫ్లోరింగ్, ఆలయం చుట్టూ సిసి ఫ్లోరింగ్ చేసేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఆలయ అభివృద్ధికి సహకారాన్ని అందించి అహర్నిశలు కృషి చేస్తున్న గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, దేశ, ఇతర దేశాలకు చెందిన ఎందరో దాతలు ఉన్నారని అభినందనలు తెలియజేశారు. రాబోయే రోజులలో యాత్రికులకు అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో తీసుకుని వస్తున్నట్లు ఈవో వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, ప్రముఖ పారిశ్రామిక వేత్త, మురళీకృష్ణ సంస్థల అధినేత వంటిపల్లి పాపారావు, గ్రామ పెద్దలు గన్ని వెంకట్రావు, వైట్ల శేషుబాబు, వైట్ల గంగరాజు, పసుపులేటి వీరబాబు, కాలా సూరిబాబు,దొమ్మేటి రామకృష్ణ, అర్చకులు, ఆసాధులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు




## భీమా పరిహారం జాప్యంతో రైతుల్లో ఆందోళన

- ప్రీమియం చెల్లింపుపై సందిగ్ధం
- పెండింగ్ పరిహారం విడుదల చేయాలని కోలంక రైతుల విజ్ఞప్తి

**కాజులూరు, పెన్ పవర్, జూలై 14:**ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో పంటల భీమా ప్రీమియం చెల్లింపుపై రైతుల్లో సందిగ్ధ పరిస్థితి నెలకొంది. గత ఏడాది ప్రకృతి విపత్తులతో పంటలు దెబ్బతిన్న రైతులకు ఇప్పటికీ భీమా పరిహారం అందకపోవడంతో ఈ ఏడాది ప్రీమియం చెల్లించాలా వద్దా అనే అయోమయంలో ఉన్నారు.గత ఏడాది 'మెంతా' తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతిన్నప్పటికీ, నష్టాలను అధికారులు నమోదు చేసినా అర్హులైన రైతులందరికీ భీమా పరిహారం అందలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కోలంక గ్రామ రైతులు పలుమార్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదులు చేసినా ఫలితం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పెండింగ్‌లో ఉన్న భీమా పరిహారాన్ని వెంటనే విడుదల చేసి, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన భీమా ప్రీమియం చెల్లింపు విధానంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. రైతులకు భరోసాగా ఉండాల్సిన పంటల భీమా పథకంలో పరిహారం మంజూరులో జాప్యం రైతుల విశ్వాసాన్ని దెబ్బతీస్తోందని రైతు సంఘాల ప్రతినిధులు పేర్కొన్నారు.

## గౌరవ వేతనాలు మంజూరు చేయండి

- ఎంపీటీసీ సభ్యుల డిమాండు
- మంజూరు చేయకుంటే ప్రత్యక్ష పోరాటం



**ఆలమూరు, పెన్ పవర్, జూలై 14;**దీర్ఘకాలికంగా యేళ్ల తరబడి మంజూరు కాకుండా నిలిచిపోయిన మండల పరిషత్ ప్రాదేశిక కౌన్సిల్ (ఎంపీటీసీ) సభ్యుల గౌరవ వేతనాలను మంజూరు చేయాలని మండల సమాఖ్య సభ్యులు డిమాండు చేశారు. ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు అధ్యక్షతన ఎంపీటీసీల సమావేశం జరిగింది. ఈసందర్భంగా పలువురు సభ్యులు గౌరవ వేతనాలను గత మూడేళ్ల నుంచి విడుదల చేయకపోవడంపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు పరిస్థితి ఈవిధంగా ఉంటే ప్రజల పరిస్థితి ఇంకే విధంగా ఉంటుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కొక్క ఎంపీటీసీకి సుమారు రూ 1.06 లక్షల బకాయి ఉందని తెలియజేశారు. దీంతో మండలంలోనున్న 22 ఎంపీటీసీ సభ్యులకు సుమారు రూ 2.25 కోట్ల వరకూ బకాయి ఉంటుదన్నారు.ప్రజా సమస్యల పరిష్కారానిమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎంపీటీసీల పట్ల ప్రభుత్వ కక్షపూరిత వైఖరి తగదని వారు వ్యాఖ్యానించారు. తమ న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటానికి సిద్ధమవుతామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ ఏ రాజుకు అందజేశారు. జడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, వైస్ ఎంపీపీలు వాసంశెట్టి దుర్గాభవానీ, నేలపూడి రత్నకుమారి. నెక్కంటి ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యాన పంటల సాగులో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతు శిక్షణా కార్యక్రమం




**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 14** : కాకినాడ జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జగ్గంపేట మండలం గోవిందాపురం మరియు మల్లిసాల గ్రామాలలో మామిడి, జీడిమామిడి మరియు ఆయిల్ పామ్ పంటలలో సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై జగ్గంపేట ఉద్యాన శాఖ అధికారి ఏ. శ్రీవల్లి ఒకరోజు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఐసీఏఆర్ ఎన్ఐఆర్‌సీఏ కృషి విజ్ఞాన కేంద్రం కలవచర్లకు చెందిన ఎన్.రఘునందన్, ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రొటెక్షన్ శాస్త్రవేత్తగా పాల్గొన్నారు. మామిడి మరియు జీడిమామిడి పంటలలో కోత అనంతర కేనోపీ నిర్వహణ, పోషక యాజమాన్యం, సమగ్ర పంట యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. నేల సారాన్ని పెంపొందించడంలో జీవ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. ఆయిల్ పామ్ పంటలో సమగ్ర పోషక యాజమాన్యం, ఎరువులు మరియు సూక్ష్మపోషకాలను సరైన సమయంలో వేయడం, వేసిన ఎరువులను మట్టితో కప్పడం ద్వారా ఎరువుల వినియోగ సామర్థ్యాన్ని పెంచడం, మొక్కల సంరక్షణ చర్యలు, అలాగే ఎల్ నినో పరిస్థితుల్లో పంటలను సంరక్షించేందుకు అనుసరించాల్సిన శాస్త్రీయ విధానాలపై రైతులకు సాంకేతిక సూచనలు అందించారు. ఎల్ నినో ప్రభావాన్ని తగ్గించేందుకు ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, ఉద్యాన శాఖ సిబ్బంది, ఉద్యాన సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## కాట్రావులపల్లిలో పొలం పిలుస్తోంది



**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 14:** మండలంలోని కాట్రావులపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గంపేట వ్యవసాయ అధికారి ఎస్.నరసింహం మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం పై రైతులకు వివరించారు. ఆకు మడుల్లో వేయాల్సిన ఎరువుల మోతాదుల గురించి అవగాహన కల్పించారు. పంట ఇన్సూరెన్స్ పథకంపై తెలియజేశారు. ఎరువులను యాప్ లో బుక్ చేసుకోవాలని లేదంటే స్థానిక రైతుసేవ కేంద్రాల్లో ఎరువుల కోసం సంప్రదించాలన్నారు. రైతులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.

## రూ.5 కోట్లతో పురావస్తు శాఖ మ్యూజియం నూతన భవనం





**కాకినాడ, పెన్ పవర్,జూలై 14**: కాకినాడలో శిథిలావస్థకు చేరుకున్న పురావస్తు శాఖ మ్యూజియం కార్యాలయానికి రూ.5 కోట్ల వ్యయంతో అత్యాధునిక సౌకర్యాలతో నూతన భవనాన్ని నిర్మించనున్నట్లు కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు తెలిపారు. మంగళవారం పురావస్తు శాఖ కార్యాలయాన్ని సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లడంతో నిధులు మంజూరయ్యాయని చెప్పారు. పురావస్తు శాఖకు చెందిన విలువైన పత్రాలు, విగ్రహాలు, ఇతర పురాతన వస్తువులను భద్రంగా సంరక్షించేలా ఆధునిక సదుపాయాలతో భవనాన్ని నిర్మించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పురావస్తు శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జగ్గంపేటలో వంద శాతం పూర్తయిన సర్ సర్వే ప్రక్రియ






**జగ్గంపేట, పెన్ పవర్, జూలై 14**: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ జగ్గంపేట మండలంలో వంద శాతం పూర్తయిందని జగ్గంపేట తహసిల్దార్ జెవిఆర్ రమేష్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియ సర్వే ఈనెల 14వ తేదీ వరకు గడువు ఇచ్చారని అయితే ఆ తేదీ ముందుగానే జగ్గంపేట మండలంలో వంద శాతం సర్వే పూర్తి చేశామన్నారు. జగ్గంపేట మండలంలో 67,500 మంది ఓటర్లు ఉండగా బిఎల్ వోలు, బిఎల్ఎ ల సహకారంతో ఇంటింటికి వెళ్లి ఎన్యూమరేషన్ పత్రాలు అందించి తిరిగి త్వరితగతిన స్వీకరించారన్నారు. అలాగే డిజిటలైజేషన్ కూడా వంద శాతం పూర్తి చేశామన్నారు. ఈ ప్రక్రియలో సుమారు 5700 మంది డెత్, డబల్ ఓటింగ్, వలసలను గుర్తించడం జరిగిందన్నారు. అయితే సర్ ప్రక్రియ మరో 10 రోజులు గడువు పొడిగించడంతో బిఎల్ఓ లను వారు సేకరించిన వివరాలను మరొక్కసారి సరిచూసుకోవాలని సూచించడం జరిగిందని తహసిల్దార్ రమేష్ పేర్కొన్నారు.

# లొల్ల గ్రామ రైతుల ఆవేదన -- అధికారుల నిర్లక్ష్యంతో నీట మునిగిన పంటలు







**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 14:**మండలంలోని లొల్ల గ్రామ పరిధిలోని వ్యవసాయ పొలాలు ముక్తేశ్వరం బ్యాంక్ కెనాల్ నుంచి ఎగబాకిన నీటితో చెరువును తలపిస్తున్నాయి. రైతులు ఎంతో శ్రమించి వేసుకున్న ఆకుమడులు వారం రోజులుగా నీటిలోనే నానిపోవడంతో కుళ్లిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోయిందని రైతులు వాపోతున్నారు. వాడపల్లి కొత్త వంతెన దిగువన రోడ్డుకు ఇరువైపులా పైపులైన్లు ఏర్పాటు చేస్తే ముంపు నీరు సైఫాన్‌లోకి వెళ్లి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని వారు సూచిస్తున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.అంతేకాకుండా, వాడపల్లి గ్రామంలోని డ్రైనేజీ నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు సరైన మార్గం లేకపోవడంతో అది పంట పొలాల్లోకి చేరి వ్యవసాయ భూములను మరింత దెబ్బతీస్తోందని రైతులు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి ముంపు నీటి సమస్యను పరిష్కరించి, రైతులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## లార్డ్స్‌లో భారత మహిళల చారిత్రక విజయం అభినందనీయం: డాక్టర్ అడ్డాల



**కాకినాడ, పెన్ పవర్ జూలై 14:** లార్డ్స్ మైదానంలో ఇంగ్లండ్‌పై భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన విజయం చారిత్రాత్మక ఘట్టమని దంత వైద్య నిపుణులు డా.అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు.స్థానిక ఆడబాల ట్రస్ట్ వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,హర్మన్‌ప్రీత్ కౌర్ నాయకత్వంలో భారత జట్టు సమష్టి ప్రదర్శనతో లార్డ్స్‌లో చరిత్ర సృష్టించిందని అన్నారు.మహిళల క్రికెట్ అభివృద్ధికి ఈ విజయం నిదర్శనమని, ప్రపంచ వేదికపై భారత మహిళా జట్టు ప్రతిభ,పట్టుదల,నైపుణ్యాన్ని చాటిచెప్పిందని కొనియాడారు. కార్యక్రమంలో ఆడబాల రత్న ప్రసాద్, పెండెం శ్రీదేవి, నగేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దారు ను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన ప్రజాప్రతినిధులు





**ఆలమూరు, పెన్ పవర్, జూలై 14;**ఆలమూరు మండల నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన కందుల కుశరాజును పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింతలూరు సొసైటీ చైర్మన్ నల్ల వెంకన్న,,చింతలూరు నీటి సంఘం అధ్యక్షులు గారపాటి శ్రీనివాస్ చౌదరి, జనార్ధన స్వామి ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, చెముడులంక ఎంపీటీసీ తమ్మన భాస్కరరావు తహసీల్దార్‌ను కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలమూరు మండల ప్రజలకు పారదర్శకంగా, వేగవంతమైన రెవెన్యూ సేవలు అందిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని కోరుతూ తమ శు భాకాంక్షలుతెలియజేశారు.తహసీల్దార్ కందుల కుశరాజు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.

## రాజకీయ కక్షతో నాపై అక్రమ కేసులు: బిజెపి నేత పైల సుభాష్ చంద్రబోస్.

వేధింపులకు భయపడేది లేదు. న్యాయస్థానంలోనే పోరాటం చేస్తా.

జగనన్న కాలనీ లో అక్రమ వసూళ్ళ పై నిజాలను బయటపెడతాననే నాపై తప్పుడు కేసులు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, జూలై 14:** స్థానిక వలస నాయకుడు వెనుక ఉండి ప్రోత్సహిస్తూ రాజకీయ కక్షతో తప్పుడు ఆరోపణలు చేసి నాపై అక్రమ కేసులు పెడుతున్నారని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు పైల సుభాష్ చంద్రబోస్ ఆరోపించారు. స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో మంగళవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం కాకినాడలో జరిగిన ప్రెస్‌మీట్‌లో తనపై అసత్య ఆరోపణలు చేశారని, రాజకీయంగా అణగత్రొక్కేందు దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. నాకు ఏనాడు పోలీసులతో విభేదాలు లేవని, వేరే పార్టీ నుంచి వలస వచ్చిన నాయకుడు ప్రాద్బలంతో ఇదంతా జరుగుతుందన్నారు.ఒక వ్యక్తి నా మీద ఒక ఫాల్స్ అలిగేషన్ చేస్తూ.కాకినాడలో నిర్వహించే పీజీఆర్ఎస్ నందు నేనేదో ఆయన్ని బెదిరించానని,దాని మీద ఒక ఫిర్యాదు చేసినట్లు,ఒక ప్రెస్ మీట్ పెట్టి చెప్పడం జరిగింది.నా మీద గతంలో సదరు వ్యక్తి ఒక ఫాల్స్ రిప్రజెంటేషన్ ఇచ్చి,అంటే జగన్న కాలనీలో జరుగుతున్న అవకతవకల మీద జగనన్న కాలనీ వాసులందరూ కూడా మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేస్తే,ఒక బాధ్యతాయతమైన పౌరుడిగా రాజకీయాల్లో ఉన్నందుకు సదరు ఫిర్యాదుపై మీరు ఎంక్వైరీ చేయించి నిజానిజాలు వెలికి తీసి తప్పు చేసిన వ్యక్తుల మీద చర్యలు తీసుకోండి అని నగర పంచాయతీ కమిషనర్ కి నేను చెప్పడం జరిగిందండి. దానిమీద కమిషనర్ పోలీసు వారికి లేఖ రాశారు. సంబంధిత వ్యక్తికి కూడా నోటీస్ ఇవ్వడం జరిగింది.దీనిపై మీ వివరణ ఇవ్వమని చెప్పేసి,ఆ వివరణ ఇస్తే వెనక ఉన్న నాయకులూ బయటికి వచ్చేస్తారనే ఉద్దేశంతో ఆ వివరణ ఇవ్వకముందే ఏదైతే మున్సిపల్ కమిషనర్ వారు నోటిస్ జారీ చేశారో అదే రోజున మా మీద ఒక ఫాల్స్ ఎఫ్ ఐ ఆర్ వేశారు. దాని మీద మమ్మల్ని అరెస్ట్ చేసి రిమాండ్ కి పంపించడం.అనంతరం మేము బెయిల్ మీద వచ్చిన తర్వాత. జిల్లాఎస్పి కి టిజిఆర్ఎస్ దగ్గరికి వెళ్లడం జరిగింది.ఆయన మా రెప్రిజిషన్ తీసుకోకపోవడం, దాని మీద మేము సమాచార చట్టాల ప్రకారం సిసిటివి పుటేజీల కోసం అయితేనేమి, ఆ పీజీ ఆర్ఎస్ రిపోర్టుల కోసం అయితేనేమి ఇవన్నీ కూడా సమాచార ఒక్క చట్టం ప్రకారం పొందడం జరిగింది.నేను అరెస్ట్ రిమాండ్ నుంచి బయటికి వచ్చి సుమారు తొమ్మిది నెలల పైనే అవుతుందండి.తొమ్మిది నెలలుగా నేను ఈ డేటా గ్యాదర్ చేసుకుంటూ సమాచార చట్టం ప్రకారం నాకు వచ్చిన సమాధానాల ఆధారంగా మా మీద ఎవరైతే కేసు పెట్టారో సదరు వ్యక్తులు,డిపార్ట్మెంట్ చేసిన తప్పులు పట్టుకొని నేను ప్రత్తిపాడు న్యాయస్థానంలో ఒక ప్రైవేట్ కంప్లైంట్ పదో తారీఖుని దాఖలు చేయడం జరిగిందండి. ఇదే ప్రభుత్వంలో ఎన్నో అవరోధాలు ఎదుర్కొన్నాను. అవన్నీ ప్రజలందరికీ తెలిసినవి.ఏదో నేను పార్టీ మారిపోయానని చెప్తున్నారు. నేను ఎప్పుడూ అవసరం కోసం పార్టీ మారలేదు. సుదీర్ఘకాలం ఏ విధమైన నెపం లేకుండా తెలుగుదేశం పార్టీలో పని చేశాను. కానీ చెప్పుడు మాటలు విని నియోజవర్గ నాయకులు విభేదించారు. ఇక వారితో పొత్తు పొసగక నేనే నాకు నచ్చిన భారతీయ జనతా పార్టీలో చేరాను. కానీ వైసీపీలో నెగ్గి పార్టీ మార్చిన వక్రబుద్ధి తెర వెనుక ఉండి నడిపిస్తున్న నాయకుడిది. ఆయనకున్న ఆలోచన ప్రకారం అవినీతి చేసి అవినీతిని కప్పిపుచ్చుకోవడం కోసం అధికార పార్టీలోకి మారిపోయే నాయకులు చాలా మంది నియోజకవర్గంలో ఉన్నారు.కాబట్టి అవినీతి పరులు పార్టీ మారిపోతున్నారు.నాకు తెలిసినా అవినీతిపరులందరూ ఎప్పటికప్పుడు పార్టీలు మారుస్తున్నారు అనే ఉద్దేశంతో నిన్న నన్ను కూడా ఇతర పార్టీ మారిన అవినీతిపరుడు అంటున్నాడు. అంటే అవినీతి చేసే పార్టీ మారిన వారితోటి పార్టీ మారారని లెక్కబెట్టాడు.వాళ్ళ అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి పార్టీలు మారుతుంటారు. అతగాడు నేను అవినీతి చేయలేదు అని చెప్పేసి ఒక ఆరోపణ మళ్ళీ చేశాడంట.అంటే?ఇంతకాలం నేను ప్రైవేట్ కంప్లైంట్ చేసే దాకా లేని బెదిరింపులు. నేను ప్రైవేట్ కంప్లల్స్ న్యాయపోరాటం చేస్తుంటే నన్ను బెదిరించడం కోసం నేను ప్రైవేట్ కంప్లైంట్ విత్డ్రా చేయించుకునేలాగా నన్ను మానసికంగా క్రుంగ తీయడం కోసం ఈ బెదిరింపు చర్యలు చేయడం జరిగింది. నా మీద పెట్టిన ప్రెస్ మీట్ వెనుక డిపార్ట్మెంట్ కుట్రుందో లేకపోతే రాజకీయ నాయకుల కుట్రుందో కూడా.నేను ప్రైవేట్ కంప్లైంట్ ఫైల్ చేసిన తర్వాత ఏమవుతుందో చూద్దాం. న్యాయస్థానాలపై నాకు అపారమైన గౌరవం ఉంది. న్యాయపోరాటంలోనే నిజాలను నిగ్గు తేలుస్తా అని ప్రెస్ మీట్ లో బయలు సుభాష్ చంద్రబోస్ ఉద్ఘాటించారు.జగనన్న కాలనీలో పన్నుల పేరుతో జరుగుతున్న అక్రమ వసూళ్ల వ్యవహారాన్ని బయటపెడతాననే భయంతోనే నాపై కేసులు పెట్టారు అని సుభాష్ చంద్రబోస్ ఆరోపించారు. తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, సమాచార హక్కు చట్టం ద్వారా అన్ని వాస్తవాలను వెలుగులోకి తెస్తానని స్పష్టం చేశారు. నేను ఎలాంటి తప్పు చేయలేదు.ఎవరికీ భయపడను. న్యాయపోరాటం చేస్తాను అని అన్నారు.ఇకపై ఏలేశ్వరం మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలను ఆధారాలతో సహా ప్రజల ముందుకు తీసుకొస్తానని ఆయన మరోసారి మీడియా ద్వారా హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

# గెలుపు వరకు గబ్బర్ సింగ్.. గెలిచాక మారిపోయారా..?






* మండల అధ్యక్షుడిగా జోష్ నింపిన నేతపై ఇప్పుడు సొంత పార్టీలోనే అసంతృప్తి..
* ఆలయ చైర్మన్‌గా నిర్ణయాలపై విమర్శలు.. కార్యకర్తలకు దూరమవుతున్నారనే చర్చ

**ఆత్రేయపురం పెన్ పవర్ జూలై 14:**
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆత్రేయపురం రాజకీయాల్లో ఒకప్పుడు"గబ్బర్ సింగ్" అంటే కార్యకర్తలకు ధైర్యం, పార్టీకి బలం అనే అభిప్రాయం ఉండేది. టీడీపీ మండల అధ్యక్షుడిగా ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) బాధ్యతలు చేపట్టిన తర్వాత పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. ఎన్నో ఏళ్లుగా నిస్తేజంగా ఉన్న మండల పార్టీ వ్యవస్థను గ్రామ స్థాయి వరకు చైతన్యపరిచి కార్యకర్తలను ఒక్కతాటిపైకి తీసుకురావడంలో ఆయన కీలకపాత్ర పోషించారనే అభిప్రాయం అప్పట్లో వ్యక్తమైంది.

**పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ చతురత**
వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కారణంగా తన కుటుంబం నుంచి మహిళా అభ్యర్థిని బరిలోకి దింపిన గబ్బర్ సింగ్ తీవ్ర ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్నారు. 14 వార్డుల్లో ప్రత్యర్థులు 10 వార్డులు గెలుచుకోవడంతో టీడీపీ శ్రేణులు ఆశలు వదిలేశాయి. అయితే రాజకీయ వ్యూహంతో చివరకు నాలుగు వార్డుల బలంతోనే సర్పంచ్ పదవిని దక్కించుకోవడం ఆయన రాజకీయ చాతుర్యానికి నిదర్శనంగా అప్పట్లో నిలిచింది.

**2024 ఎన్నికల్లో కీలక పాత్ర**
2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి విజయం కోసం గబ్బర్ సింగ్ క్షేత్రస్థాయిలో తీవ్రంగా శ్రమించారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. గ్రామాలు చుట్టేస్తూ పార్టీ శ్రేణులను సమన్వయం చేయడం, నాయకులను కలుపుకొని ముందుకు సాగడం ద్వారా విజయంలో తనవంతు పాత్ర పోషించారని అప్పట్లో ప్రశంసలు దక్కాయి. ఈ నేపథ్యంలో వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం చైర్మన్ పదవి ఆయనకే ఖాయమన్న ప్రచారం కూడా జోరుగా సాగింది.

**చైర్మన్ పదవి... మొదలైన వివాదాలు**
కొన్ని రాజకీయ పరిణామాల మధ్య గబ్బర్ సింగ్ దేవస్థానం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. అయితే బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజులకే ఆయన వ్యవహారశైలి వివాదాలకు కేంద్రబిందువైంది. గెలుపు వరకు అందరితో కలిసి నడిచిన నాయకుడు... పదవి వచ్చిన తర్వాత మాత్రం కార్యకర్తలకు దూరమయ్యారనే విమర్శలు సొంత పార్టీ నుంచే వినిపిస్తున్నాయి.

**కార్యకర్తలకు అందుబాటులో లేరా..?**
పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం వెళ్లే కార్యకర్తలకు సరైన సహకారం అందించడం లేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎన్నికల సమయంలో అండగా నిలిచిన కార్యకర్తలను ఇప్పుడు పట్టించుకోవడం లేదని, వ్యక్తిగత పనులకే అధిక ప్రాధాన్యం ఇస్తున్నారనే చర్చ మండల రాజకీయాల్లో సాగుతోంది.

**పెట్రోల్ బంకు... బస్ షెల్టర్ వివాదం**
ఆత్రేయపురం కాలవ సెంటర్‌లోని పెట్రోల్ బంకు రహదారి వైపు స్పష్టంగా కనిపించేలా ప్రభుత్వ బస్ షెల్టర్ తొలగించారనే ఆరోపణలు కూడా తీవ్ర చర్చకు దారితీశాయి. ప్రజా ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చారనే విమర్శలు అప్పట్లో వినిపించాయి.


**రూ.8 లక్షల క్యాబిన్‌పై రాజకీయ రగడ**
దేవస్థానంలో అన్నదాన కార్యక్రమం వద్ద ఏర్పాటు చేసిన క్యాబిన్‌పై కూడా వివాదం చెలరేగింది. మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ ఆలయ నిధుల నుంచి సుమారు రూ.8 లక్షలు ఖర్చు చేసి క్యాబిన్ నిర్మించారని ఆరోపించారు. దీనిపై స్పందించిన గబ్బర్ సింగ్, ఆ క్యాబిన్‌ను పూర్తిగా తన సొంత నిధులతో నిర్మించానని స్పష్టం చేశారు. అయినప్పటికీ ఈ అంశం రాజకీయంగా చర్చనీయాంశంగానే కొనసాగుతోంది.

**డైరెక్టర్లతో సమన్వయం లోపించిందా..?**
దేవస్థానం పాలకమండలిలోని 17 మంది డైరెక్టర్లతో సమన్వయం లేకుండా నిర్ణయాలు తీసుకుంటున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఆలయ అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో డైరెక్టర్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడం లేదని, సమావేశాల్లో తమ అభ్యంతరాలను పలుమార్లు వ్యక్తం చేసినా పెద్దగా స్పందన లేదని కొందరు వర్గాలు చెబుతున్నాయి.

**భక్తుల్లోనూ అసంతృప్తి..?**
ఆలయ చైర్మన్‌గా భక్తులకు మెరుగైన సేవలు అందించాల్సిన సమయంలో అనవసర వివాదాలు చోటుచేసుకోవడం పట్ల కొందరు భక్తులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. దేవస్థానం అభివృద్ధి, సేవల విస్తరణపై దృష్టి పెట్టాల్సిన సమయంలో రాజకీయ వివాదాలు ఎక్కువ కావడం మంచిది కాదని అభిప్రాయపడుతున్నారు.

**రాజకీయంగా ప్రభావం ఉంటుందా..?**
ఒకప్పుడు కార్యకర్తలకు అండగా నిలిచిన నాయకుడిగా పేరొందిన గబ్బర్ సింగ్‌పై ఇప్పుడు అదే కార్యకర్తల నుంచి అసంతృప్తి వ్యక్తమవుతుండటం టీడీపీ వర్గాల్లో చర్చకు దారితీసింది. మండల అధ్యక్షుడు, దేవస్థానం చైర్మన్ అనే రెండు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పార్టీ, ఆలయ పరిపాలన మధ్య సమతుల్యత పాటించాల్సిన అవసరం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.








# అల్లూరి రచ్చబండ వద్ద గంగాలమ్మ వారికి పూజలు హోమాలు..





**అడ్డతీగల, పెన్ పవర్, జూలై 14;** అడ్డతీగల మండలం పైడి పుట్ట అల్లూరి శ్రీరామరాజు రచ్చబండ ఆవరణంలో కొలువై ఉన్న శ్రీ మాతృ గంగాలమ్మ తల్లి ప్రాంగణంలో మంగళవారం అమావాస్య ను పురస్కరించుకొని పూజలు, హోమాలు నిర్వహించారు. బ్రహ్మశ్రీ అయ్యప్ప పురోహితులు వేదమంత్రచారణనడుమ పూజా కార్యక్రమాలు, హోమాలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆశీస్సులను ఇచ్చారు. ఈ పూజ హోమాధి కార్యక్రమాల్లో అల్లూరి వంశీకులు అల్లూరి మనుమడు అల్లూరి. శ్రీరామరాజు కుటుంబ సమేతంగా పాల్గొని ఈ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతి నెల అమావాస్య రోజున పూజలు, హోమాలు నిర్వహిస్తామని, అల్లూరి శ్రీరామరాజు యువజన సంఘం వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పవన్ గిరి స్వామీజీ తణుకు. వెంకటరామయ్య దంపతులు, వి. నాగార్జున, పరదా. సోమన్న దొర దంపతులు, పరదా. పార్వతీ దంపతులు, గ్రామస్తులు పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.?

# నీతికి,నిజాయితీకి మారు పేరు మాజీ మంత్రి ముద్రగడ.





**-ఆయన మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి, ప్రజలకు తీరని లోటు.**

**-మాజీ మంత్రి తోట నరసింహం.**

**కిర్లంపూడి, పెన్ పవర్, జూలై, 14:** నీతికి నిజాయితీకి మారు పేరు మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం.అటువంటి ముద్రగడ మృతి చెందడం చాలా బాధాకరం, ఆయన మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే కాదు,కుటుంబ సభ్యులకు, అభిమానులకు వ్యక్తిగతంగా మా కుటుంబానికి ఎంతో తీరని లోటని మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. హైదరాబాద్ సింధూ ఆసుపత్రిలో చికిత్స పొందుచూ మృతి చెందిన ముద్రగడ మరణ వార్త తెలుసుకున్న వెంటనే తోట నరసింహం ఆయన కుమారుడు తోట రాంజీ మండల కేంద్రమైన కిర్లంపూడి ముద్రగడ నివాసానికి చేరుకున్నారు. ముద్రగడ కుటుంబ సభ్యులను పరామర్శించి తమ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా రాజకీయ నేతగా పలు పదవులు చేపట్టి పదవులకే వన్నెతెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రజల కోసం పలు ఉద్యమాలు చేపట్టడమే కాకుండా, కాపు ఉద్యమం చేపట్టి యావత్ కాపు జాతిని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఏకతాటిపైకి తీసుకొచ్చారన్నారు.ఉద్యమం అంటేనే ముద్రగడ, ముద్రగడ అంటేనే ఉద్యమం అని తోట నరసింహం అన్నారు. ఆయన మృతి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకే కాకుండా, ఆయన అభిమానులకు, కుటుంబ సభ్యులకు, వ్యక్తిగతంగా మా కుటుంబానికి ఎంతో తీరనిలోటని తోట నరసింహం అన్నారు.

# ఎమ్మార్వో జీవీ సుబ్బారావుకు జనసేన నాయకుల సత్కారం



**పెన్ పవర్, ద్వారకాతిరుమల । జులై 14:**ద్వారకాతిరుమల మండల తహసీల్దార్, మండల రెవెన్యూ అధికారి (ఎమ్మార్వో) జీవీ సుబ్బారావును జనసేన పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా సత్కరించారు.

ద్వారకాతిరుమల మండలం పి. కన్నాపురం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని ఎస్సీ స్మశానవాటికకు దారి కల్పించడంలో అహర్నిశలు కృషి చేసి కీలక పాత్ర పోషించినందుకు గోపాలపురం నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు, జనసైనికులు ఆయనను శాలువాతో సన్మానించి అభినందించారు.

అలాగే, ద్వారకాతిరుమల మండల ప్రజలు అందజేసిన రెవెన్యూ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారం కోసం కృషి చేస్తున్న తహసీల్దార్ సుబ్బారావును ఈ సందర్భంగా సువర్ణరాజు ప్రత్యేకంగా అభినందించారు.

పి. కన్నాపురం ఎస్సీ స్మశానవాటికకు దారి ఏర్పాటులో రైతులను ఒప్పించి సమస్య పరిష్కారానికి తహసీల్దార్ జీవీ సుబ్బారావు చేసిన కృషి ప్రశంసనీయమని సువర్ణరాజు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు





**పెన్ పవర్, ద్వారకాతిరుమల । జులై 14**
జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకుని తిరిగి ప్రజాసేవలోకి రావాలని ఆకాంక్షిస్తూ ద్వారకాతిరుమల మండల జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కొద్దిరోజుల క్రితం ముంబైలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో పవన్ కళ్యాణ్ భుజానికి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో, ఆయన త్వరితగతిన కోలుకోవాలని ద్వారకాతిరుమల శ్రీ కందేగలమ్మ అమ్మవారి ఆలయంలో పవన్ కళ్యాణ్ గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి కోసం, ప్రజల సంక్షేమం కోసం, పార్టీ కార్యకర్తల కోసం పవన్ కళ్యాణ్ ఎంతో శ్రమించారని అన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకుని మళ్లీ ప్రజాక్షేత్రంలోకి రావాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు.

నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లోని ప్రముఖ దేవాలయాలతో పాటు చర్చిలు, మసీదుల్లో కూడా పవన్ కళ్యాణ్ ఆరోగ్యాన్ని ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కార్యకర్తల ఆశీస్సులతో పవన్ కళ్యాణ్ త్వరలోనే ప్రజాసేవలోకి తిరిగి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం దేవాలయ నిర్వాహకులు చిలుకూరి ధర్మారావు దొడ్డిగర్ల సువర్ణరాజుతో పాటు పలువురు నాయకులను శాలువాలతో సత్కరించారు.

## ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ తర్వాత టీమిండియా కోచ్‌ల్లో ఒకరు రాజీనామా?

**టెన్ దూస్కాటే రాజీనామాకు సిద్ధమైనట్లు కథనం**

**బీసీసీఐకి నిర్ణయం తెలిపినట్లు సమాచారం**

**ఇంగ్లండ్ సిరీస్ తర్వాత తప్పుకొనే అవకాశం**

**వ్యక్తిగత కారణాలతోనే నిర్ణయమని సమాచారం**

**కుటుంబంతో ఎక్కువ సమయం గడపాలని భావన**



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ జట్టు సహాయ కోచ్ ర్యాన్ టెన్ డస్కాటే తన పదవికి రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇంగ్లండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్ ముగిసిన తర్వాత బాధ్యతల నుంచి తప్పుకోవాలనే తన నిర్ణయాన్ని ఇప్పటికే బీసీసీఐకి తెలియజేసినట్లు క్రిక్‌బజ్ కథనం వెల్లడించింది. బీసీసీఐతో పాటు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ అంగీకరిస్తే, ఇంగ్లండ్‌తో చివరి వన్డే అతడికి భారత జట్టుతో ఆఖరు మ్యాచ్ కానుంది.
టెన్ డస్కాటే నిర్ణయానికి అసంతృప్తి కారణం కాదని క్రిక్‌బజ్ కథనం పేర్కొంది. వ్యక్తిగత కారణాలతో పాటు కుటుంబానికి ఎక్కువ సమయం కేటాయించాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. లండన్‌లో నివసిస్తున్న తన కుటుంబంతో ఎక్కువ సమయం గడపడంతో పాటు తక్కువ ప్రయాణాలు ఉండే బాధ్యతలను స్వీకరించాలని అతడు భావిస్తున్నట్లు వెల్లడించింది.రెండేళ్ల క్రితం భారత జట్టు సహాయ కోచ్‌గా టెన్ డస్కాటే బాధ్యతలు చేపట్టాడు. అతడి తొలి ఒప్పందం కూడా ఇటీవలే ముగిసినట్లు సమాచారం. గౌతమ్ గంభీర్ సిఫార్సుతోనే అతడు కోచింగ్ బృందంలో చేరగా, రాజీనామాను ఆమోదించాలా వద్దా అనే విషయంలో గంభీర్‌కు కూడా అభిప్రాయం చెప్పే అవకాశం ఉందని కథనం పేర్కొంది.
అయితే అతడి రాజీనామాను అడ్డుకునే అవకాశం చాలా తక్కువగా ఉందని తెలిపింది.మరోవైపు, భారత మాజీ చీఫ్ సెలెక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో టీ20 సిరీస్‌ల్లో గంభీర్‌కు పూర్తి స్థాయి జట్టు అందుబాటులో లేదన్నాడు. హార్దిక్ పాండ్యా, జస్‌ప్రీత్ బుమ్రా లేకపోవడం ప్రభావం చూపిందని చెప్పాడు. రెండు సిరీస్‌ల్లో ఓడిపోయినంత మాత్రాన గంభీర్‌ను విమర్శించడం తొందరపాటు అవుతుందని వ్యాఖ్యానించాడు.

## ఎడ్జ్‌బాస్టన్ లో భారత బౌలర్ల జోరు.. 258 పరుగులకే ఇంగ్లండ్ ఆలౌట్

- భారత్‌తో జరుగుతున్న తొలి వన్డేలో 258 పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్
- 76 పరుగులతో అజేయంగా నిలిచి ఒంటరి పోరాటం చేసిన జో రూట్
- 68 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన లియామ్ డాసన్
- నాలుగు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించిన స్పిన్నర్ అక్షర్ పటేల్
- భారత బౌలర్ల ధాటికి కుప్పకూలిన ఇంగ్లండ్ టాప్ ఆర్డర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లండ్ పర్యటనలో భాగంగా బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరుగుతున్న తొలి వన్డేలో భారత బౌలర్లు సత్తా చాటారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆతిథ్య ఇంగ్లండ్ జట్టును 47.5 ఓవర్లలో 258 పరుగులకే ఆలౌట్ చేశారు. భారత స్పిన్నర్ అక్షర్ పటేల్ నాలుగు వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాసించగా, మాజీ కెప్టెన్ జో రూట్ (76 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. అతనికి తోడుగా లియామ్ డాసన్ (68) అర్ధశతకంతో రాణించాడు. దీంతో టీమిండియా ముందు 259 పరుగుల లక్ష్యం నిలిచింది.ఇన్నింగ్స్ ఆరంభంలో ఇంగ్లండ్ ఓపెనర్లు బెన్ డకెట్ (43), జాకబ్ బెథెల్ (14) తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించి శుభారంభం అందించారు. అయితే, ఈ దశలో భారత బౌలర్లు పుంజుకున్నారు. కేవలం 19 పరుగుల వ్యవధిలోనే ఇంగ్లండ్ 4 కీలక వికెట్లు కోల్పోయి 80/5 స్కోరుతో కష్టాల్లో పడింది. కెప్టెన్ హ్యారీ బ్రూక్ (1), జోస్ బట్లర్ (5), సామ్ కరన్ (0) సింగిల్ డిజిట్‌కే పరిమితమై పెవిలియన్‌కు క్యూ కట్టారు.ఈ క్లిష్ట పరిస్థితుల్లో క్రీజులో నిలిచిన జో రూట్, లియామ్ డాసన్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. వీరిద్దరూ ఏడో వికెట్‌కు 121 పరుగుల విలువైన భాగస్వామ్యం నెలకొల్పి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రమాదకరంగా మారుతున్న ఈ జోడీని అక్షర్ పటేల్ విడదీశాడు. డాసన్ ఔటయ్యాక, ఇంగ్లండ్ ఇన్నింగ్స్ మళ్లీ తడబడింది. చివర్లో జోఫ్రా ఆర్చర్ (12) వేగంగా ఆడినా, అక్షర్ తన స్పిన్‌తో టెయిలెండర్లను చుట్టేశాడు.భారత బౌలర్లలో అక్షర్ పటేల్ 4 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేయగా, ప్రసిద్ధ్ కృష్ణ, అరంగేట్ర బౌలర్ గుర్నూర్ బ్రార్ చెరో 2 వికెట్లు తీశారు. జస్ప్రీత్ బుమ్రా, శివమ్ దూబేలకు తలో వికెట్ దక్కింది. బుమ్రా తన 9 ఓవర్లలో కేవలం 31 పరుగులే ఇచ్చి ఇంగ్లండ్ బ్యాటర్లపై ఒత్తిడి పెంచాడు. కీలకమైన కెప్టెన్ హ్యారీ బ్రూక్ వికెట్ ను తన ఖాతాలో వేసుకున్నాడు.

## ఒకే స్టేడియం.. ఒకే మ్యాచ్.. మాట్లాడుకోని గంభీర్, కోహ్లీ.. భారత జట్టులో మళ్లీ కోల్డ్ వార్?





**హైదరాబాద్ పెన్ పవర్:** జశీశ్రీస ఝెుతీ-ాస్త్రుఱఅ ఖశీష్ప్రశ్రీఱ జం +ఱఎవ్ప్రఅతీ: ఇంగ్లాండ్‌తో జరుగుతున్న 3 వన్డేల సిరీస్‌కు ముందు భారత జట్టులో కోల్డ్ వార్ కొనసాగుతున్నట్లు తెలుస్తుంది. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మధ్య మళ్లీ విభేదాలు తలెత్తాయా? అనే అనుమానాలు ఇప్పుడు ఫ్యాన్స్ ని తెగ వేధిస్తున్నాయి. బర్మింగ్‌హామ్ వేదికగా ఇంగ్లాండ్‌తో తొలి వన్డేకి ముందు జరిగిన ప్రాక్టీస్ సెషన్స్ లో ఈ ఇద్దరు కనీసం మాట్లాడుకోలేదని వస్తున్న వార్తలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.

**నెట్స్‌లో కనిపించని కెమిస్ట్రీ:**
ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో విరాట్ కోహ్లీ బ్యాటింగ్ ప్రాక్టీస్‌ను గంభీర్ చాలా నిశితంగా గమనించారు. కానీ నేరుగా కింగ్ కోహ్లీ దగ్గరికి వెళ్లి సలహాలు ఇవ్వకుండా, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ ద్వారా సందేశాలు పంపడం గమనార్హం. ఈ సెషన్‌లో అనవసర షాట్లకు ప్రయత్నించి కోహ్లీ కొన్నిసార్లు క్లీన్ బౌల్డ్ కావడంతో, గంభీర్ స్వయంగా వెళ్లిపోకుండా.. బ్యాటింగ్ కోచ్‌కు చెప్పి కోహ్లీతో మాట్లాడించారు. ఈ ఇండైరెక్ట్ కమ్యూనికేషన్ కి సంబంధించిన వీడియో ఒక్కసారిగా నెట్టింట వైరల్ కావడంతో, వీరిద్దరి మధ్య మళ్లీ లొల్లి స్టార్ట్ అయిందనే ప్రచారం జరుగుతుంది.

**గిల్, రోహిత్‌లతో మాటలు.. కోహ్లీతో మాత్రం నో టాక్స్:**
ప్రాక్టీస్ ముగిసిన తర్వాత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ స్టేడియంలో రోహిత్ శర్మ, కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌లతో పాటు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్‌తో సుదీర్ఘంగా మాట్లాడాడు. కానీ, భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీతో మాత్రం ఒక్కసారిగా మాట్లాడినట్లు ఎక్కడ కూడా కనిపించలేదు. అటు కోహ్లీ కూడా గంభీర్ సైడ్ వెళ్లేందుకు కూడా ప్రయత్నిం చేయలేదు. ఈ నిశ్శబ్ద యుద్ధం టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న కోల్డ్ వైబ్స్ కు అద్దం పడుతోందని ఇంటర్నేషనల్ మీడియా కోడైకూస్తుంది.

## ఆన్‌స్క్రీన్ ఫ్లాప్.. ఆఫ్‌స్క్రీన్ సూపర్ హిట్!

వెల్వెట్ బ్లాక్ దుస్తుల్లో 'పవర్ గ్లామర్'ను ప్రదర్శిస్తున్న షామా సికందర్





సినిమా ఇండస్ట్రీలో హీరో హీరోయిన్ల మధ్య ప్రేమ చిగురించడం, ఆ తర్వాత వారు పెళ్లి బంధంతో ఒక్కటవ్వడం మనం తరచూ చూస్తూనే ఉంటాం. అయితే ఆశ్చర్యకరంగా టాలీవుడ్‌లో కొంతమంది స్టార్స్ నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోరంగా ఫ్లాప్ అయ్యాయి. కానీ, ఆ సినిమాలే వారి జీవిత భాగస్వాములను వారికి పరిచయం చేశాయి. ఆన్‌స్క్రీన్‌పై ఫ్లాప్ అయినప్పటికీ, ఆఫ్‌స్క్రీన్‌లో సూపర్ హిట్ అయిన ఆ క్రేజీ రియల్ లైఫ్ జంటల ముచ్చట్లు మీకోసం..

**జీవిత – రాజశేఖర్:**
టాలీవుడ్ సీనియర్ కపుల్ యాంగ్రీ స్టార్ రాజశేఖర్, జీవితలది ఎవర్ గ్రీన్ లవ్ స్టోరీ. వీరిద్దరూ 'తలంబ్రాలు' సినిమాతో తొలిసారి స్క్రీన్ షేర్ చేసుకున్నారు. ఇక ఆ సినిమా టైమ్‌లోనే వీరిద్దరి ఆలోచనలు కలవడంతో ప్రేమలో పడ్డారు. ఆ తర్వాత 1991లో పెళ్లి చేసుకున్న ఈ సీనియర్ జంట ఇప్పటికీ ఇండస్ట్రీలో బెస్ట్ కపుల్‌గా కొనసాగుతున్నారు.

**మహేష్ బాబు – నమ్రత శిరోద్కర్:**
టాలీవుడ్‌లోనే మోస్ట్ బ్యూటిఫుల్ అండ్ క్రేజీ కపుల్ ఎవరంటే మహేష్ బాబు, నమ్రత జంట అని కచ్చితంగా చెప్పొచ్చు. వీరిద్దరూ కలిసి 'వంశీ' అనే చిత్రంలో నటించారు. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎంత పెద్ద ఫ్లాప్ అయిందో అందరికీ తెలిసిందే. కానీ ఈ సినిమా షూటింగ్ సమయంలోనే వీరిద్దరూ ప్రేమలో పడ్డారు. ఆ తర్వాత పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకుని, ఇప్పుడు హ్యాపీగా లైఫ్ లీడ్ చేస్తున్నారు.

**వరుణ్ తేజ్ – లావణ్య త్రిపాఠి:**
మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి లవ్ స్టోరీ కూడా ఇలాంటిదే. వీరిద్దరూ కలిసి నటించిన మొదటి సినిమా 'మిస్టర్' అట్టర్ ఫ్లాప్‌గా నిలిచింది. కానీ ఈ సినిమా సెట్స్‌లోనే వీరి మధ్య స్నేహం కాస్తా ప్రేమగా మారింది. ఇక దాదాపు నాలుగేళ్ల పాటు తమ ప్రేమను సీక్రెట్‌గా ఉంచిన ఈ జంట, ఆ తర్వాత ఘనంగా వివాహం చేసుకున్నారు. ప్రస్తుతం ఈ అన్యోన్య దంపతులకు ఒక కొడుకు కూడా ఉన్నాడు.

**నారా రోహిత్ – సిరి లెల్లా:**
నటుడు నారా రోహిత్ కూడా తన సినిమా హీరోయిన్నే లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. రోహిత్, సిరి లెల్లా జంటగా 'ప్రతినిధి 2' అనే చిత్రంలో నటించారు. ఈ సినిమా ఆడియన్స్‌ను పెద్దగా ఆకట్టుకోలేక ఫ్లాప్ లిస్ట్‌లో చేరింది. అయితే ఈ సినిమా పరిచయంతోనే ఒకటైన ఈ ఇద్దరూ, గతేడాది వివాహ బంధంతో అధికారికంగా తమ రియల్ లైఫ్ జర్నీని స్టార్ట్ చేశారు.

**వరుణ్ సందేశ్ – వితికా షేరు:**
ఇక వరుణ్ సందేశ్ 'కొత్త బంగారు లోకం' సినిమాతో ఒకప్పుడు యూత్‌లో ఓ రేంజ్ క్రేజ్ తెచ్చుకున్నాడు. ఆ తర్వాత వరుస ఫ్లాపులు పడుతున్న సమయంలో వితికాతో కలిసి 'పడ్డానండీ ప్రేమలో మరి' అనే సినిమాలో నటించాడు. ఇక ఈ సినిమా ఫ్లాప్ అయినా, వీరిద్దరూ మాత్రం నిజంగానే ఒకరి ప్రేమలో ఒకరు పడిపోయి పెళ్లి పీటలెక్కారు.

**రితేష్ దేశ్ ముఖ్ – జెనీలియా:**
తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్న జెనీలియా, బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్ ముఖ్‌ను ప్రేమించి పెళ్లాడింది. వీరిద్దరూ కలిసి నటించిన 'తుజే మేరీ సనమ్' అనే హిందీ చిత్రం యావరేజ్‌గా ఆడింది. ఆ సినిమాతో మొదలైన వీరి బంధం పెళ్లి వరకు తీసుకెళ్లింది. ఇక ప్రస్తుతం ఈ జంట బాలీవుడ్‌లోనే మోస్ట్ హ్యాపియెస్ట్ కపుల్‌గా పేరు తెచ్చుకుంది. సినిమా రిజల్ట్‌తో సంబంధం లేకుండా, మనసు కలిస్తే జీవితం ఎంత అందంగా ఉంటుందో ఈ సెలబ్రిటీ జంటలను చూస్తే అర్థమవుతుంది. వెండితెరపై ఫ్లాప్ టాక్ తెచ్చుకున్నప్పటి కీ, నిజ జీవితంలో మాత్రం ఒకరికొకరు తోడుగా ఉంటూ వందకు వంద మార్కులతో సూపర్ హిట్ జంటలుగా దూసుకుపోతున్నారు.

అద్భుతమైన సంప్రదాయ రూపంతో అభిమానుల మనసు గెలుచుకున్న నాభా నటేష్



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District-533003
Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com